ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -165 | పేజీలు - 8 | వెల - 03/- | శనివారం20 సెప్టెంబర్ 2025

## నదుల అనుసంధానానికి
# సిద్ధంగా ఉన్నాం...

### సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

**భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది**
**డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి**
**నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా**
**నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన**



**అమరావతి, సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):**
నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగతాది 2లో...

## ప్లాస్టిక్ రహిత
# ఏపీ లక్ష్యం...

**త్వరలో పటిష్ట కార్యాచరణ: పవన్ కల్యాణ్**
**ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక కార్యాచరణ**
**రెండు మూడు నెలల్లో పూర్తిస్థాయి ప్రణాళిక వెల్లడి**
**రాజకీయ నాయకుల నుంచే మార్పు మొదలవ్వాలని పిలుపు**



**అమరావతి, సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ కోసం త్వరలోనే ఒక పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను తీసుకురానున్నట్లు ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో ప్లాస్టిక్ వినియోగంపై ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ప్లాస్టిక్ మన జీవితాల్లో భాగమైపోయిందని, దీనికి ప్రత్యామ్నాయాలపైమిగతాది 2లో...



## మద్యం కుంభకోణంలో కూపీ లాగుతున్న ఇడి

**షెల్ కంపెనీల వివరాలు రాబుడుతున్న అధికారులు**

**అమరావతి, సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. ఢిల్లీలో గత పది రోజులుగా ఈడీ, ఆదాయ పన్ను శాఖ అధికారుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. మిగతాది 2లో...

# ఇదేం రాక్షసత్వం..?

### మా వాళ్లను ఎందుకు అడ్డుకుంటున్నారు?: జగన్

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ ఆందోళనలు**
**నిరసనకారులపై లాఠీ-ఛార్జ్, అరెస్టులను ఖండించిన జగన్**
**ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఘాటు విమర్శలు**
**ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకునేదాకా పోరాటం ఆగదని హెచ్చరిక**
**ఆందోళనల్లో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, విద్యార్థులకు అభినందనలు**



**అమరావతి, సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన ఆందోళనలను అణచివేస్తున్నారని ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ పార్టీ నాయకులు, విద్యార్థులపై లాఠీఛార్జులు, అరెస్టులు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.
మిగతాది 2లో...



## టీడీపీలో చేరిన ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు

**చేరినవారిలో మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి**
**టీడీపీ తీర్థం పుచ్చుకున్న కర్రి పద్మశ్రీ**
**హాజరైన టీడీప్తీ అధ్యక్షుడు పల్లా, ముఖ్య నేతలు**

**అమరావతి, సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):**
జగన్ నాయకత్వంలోని వైసీపీకి భారీ షాక్ తగిలింది. తాజాగా, ముగ్గురు శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) టీడీపీలో చేరారు. ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. మిగతా 2లో...

## వీధి వ్యాపారికి, సీఈఓకి
# ఒకే టెక్నాలజీ

**టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్ అన్న ప్రధాని మోదీ**
**వీధి వ్యాపారి, కార్పొరేట్ అధికారికి ఒకే యూపీఐ విధానమని వెల్లడి**
**అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం : మంత్రి అశ్విని వైష్ణవ్**
**గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవమని వ్యాఖ్య**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):**
దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు. గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. మిగతాది 2లో...

## చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు

**: కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి**
**కేటీఆర్ లోకేశ్‌ను ఎందుకు కలిశారో చెప్పాలని నిలదీత**
**చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్న**


2లో.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై
# స్పీకర్ విచారణ..
### ఆరుగురికి మళ్లీ నోటీసులు

**పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ విచారణ ప్రారంభం**
**బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు**
**ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా నోటీసుల జారీ**
**మరింత సమాచారం అందించాలని ఇరు పక్షాలను కోరిన స్పీకర్**
**ఎమ్మెల్యేల సమాధానాలకు ఇప్పటికే బీఆర్ఎస్ కౌంటర్ దాఖలు**


2లో.

## రెండు రోజుల ముందుగానే
# దసరా సెలవులు..
### ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు

**ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిర్ణయం**
**రెండు రోజుల ముందుగానే ప్రారంభం కానున్న సెలవులు**
**ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ ప్రకటన**


2లో.

# నదుల అనుసంధానానికి సిద్ధంగా ఉన్నాం...

(మొదటి పేజి తరువాయి)

సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు- తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ- ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయీకి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలం లో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె-టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు-, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 903 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, కపఃు ఆ ప్రాజెక్ట్ ను నిలిపి వేసింది... ఏ పని చేసినా ఈ ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేస్తాము... కరువు జిల్లా గా ఉన్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందించేందుకు 1996 వ సంవత్సరం లో పునాది వేశాను.. 4306 కోట్ల ఖర్చు చేసాము,మరొక 2059 కోట్లు- ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేది... కానీ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే గత ప్రభుత్వం హడావుడి గా ప్రారంభించింది.. ప్రకాశం పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు వచ్చే ఏడాది జులై వరకు పూర్తి చేస్తామన్నారు. కుప్పం ప్రాంతానికి నీళు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. దీనికి మళ్లీ రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తాం. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం. శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు-నగరికి; మల్యాల నుంచి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తరలించాం. పులివెందులలోని చెరువులకూ నీళ్లందించాం. హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.13 వేల కోట్లు- ఖర్చు చేశాం. దీని ద్వారా 40 టీ-ఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో -టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ప్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ.2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ- సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ.100 కోట్లు- ఫైన్ వేసి, రూ.25 కోట్లు- కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ.25 కోట్లు- జరిమానా కట్టింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మద్యం కుంభకోణంలో కూపీ లాగుతున్న ఇడి

(మొదటి పేజి తరువాయి)

ఏపీ మద్యం కుంభకోణంలో సిట్ అధికారులు మూడు ఛార్జిషీట్‌లు దాఖలు చేసిన అంశంపై ఆరా తీశారు. కాగా, నాలుగు రోజులు క్రితం ఊఉ అధికారులు విజయవాడ వచ్చి సిట్ అధిపతి రాజశేఖర్ బాబుతో చర్చలు జరిపారు. మూడు ఛార్జిషీట్లు-, షెల్ కంపెనీల వివరాలు, సీజ్ చేసిన స్థిర, చరాస్తుల వివరాలను ఊఉ అధికారులు సేకరించారు. ఆ తర్వాత గురువారం నాడు ఏక కాలంలో హైదరాబాద్, చెన్నై, ఢిల్లీలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, సువర్ణ దుర్గ బాటిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలపై దాడులు చేశారు. అలాగే సికింద్రాబాద్ లోని రావు సాహెబ్ బూరుగు మహదేవ్ జ్యువెలర్స్ సహా మరో కంపెనీలో ఈడీ అధికారులు శుక్రవారం ఉదయం సోదాలు చేపట్టారు. అంతేకాకుండా, చెన్నైలోని ఃూ మోహన్ లాల్ జ్యువెల్లరీస్ ప్రైవేట్ లిమిటె-డ్, ది ఇండియా ఫ్రూట్స్ ప్రైవేట్ లిమి-టె-డ్‌పైనా దాడులు చేశారు. అయితే, ఈ దాడుల్లో హైదరాబాద్ లోని మహదేవ్ జ్యువెల్లరీస్, చెన్నైలోని బంగారం షాపుల్లో కీలక డేటాను ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే కొంతమందికి నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. బ్లాక్ మనీని వైట్‌గా మార్చేందుకు బిల్లులు జారీ చేసి చెల్లింపులు జరిపినట్లు- గుర్తించిన ఈడీ అధికారులు.. దానికి సంబంధించిన కీలక డేటాను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రూ.175కోట్ల విలువైన బంగారు నాణేలు ఎవరి కోసం కొనుగోలు చేశారన్న దానిపై ఆరా తీస్తున్నారు. స్వాధీనం చేసుకున్న డేటా, బ్యాంక్ లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. పూర్తి నివేదికను ఢిల్లీలో ఉన్న ఉన్నతాధికారులకు పంపించేందుకు కసరత్తు చేస్తున్నారు ఈడీ అధికారులు. నివేదికను పూర్తిస్థాయిలో రూపొందించి పంపే సమయంలో సిట్ ను ఈడీ అధికారులను సంప్రదిస్తున్నారు. మద్యం కుంభకోణంలో కొన్ని లావాదేవీలపై ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ దృష్టి సారించింది. ఈ రోజు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో ఊఉ అధికారులు నివేదికను రూపొందించే పనిలో పడ్డారు. అయితే, ఈడీ దాడులు ప్రారంభం కావడంతో నిన్నంతా తాడేపల్లి ప్యాలెస్‌లో ఆందోళన నెలకొన్నట్లు- తెలుస్తోంది. ఈ రోజు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సోదాలు పూర్తి కావడంతో బెంగళూరుకు వైసీపీ అధినేత జగన్ వెళ్లారని తెలుస్తోంది.ద

# రెండు రోజుల ముందుగానే దసరా సెలవులు..

**అమరావతి, సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఏడాది దసరా సెలవుల తేదీలలో మార్పు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే రెండు రోజుల ముందే, అంటే ఈ నెల 22 నుంచే సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ విషయాన్ని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. "పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22 నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు నా దృష్టికి తీసుకొచ్చారు. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకూ దసరా పండుగ సెలవులు ఇవ్వాలని నిర్ణయించాం" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. వాస్తవానికి, విద్యాశాఖ ముందుగా జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఉన్నాయి. అయితే, తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అదనంగా రెండు రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబర్ 3న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు

**: కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి**

న్యూఢిల్లీ, **సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ముఖ్యమంత్రి హోదాలోనే కలిశానని, ఆ సమావేశంలో ఎలాంటి దాపరికం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను ఎందుకు కలవాల్సి వచ్చిందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని, ఆ సమయంలో కేటీఆర్ వారిని అణచివేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "లోకేశ్ తమ సోదరుడి వంటి వారని చెప్పే కేటీఆర్, చంద్రబాబు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం స్పందించలేదు. పైగా నిరసన తెలిపిన వారిపై చర్యలు తీసుకున్నారు" అని ఆయన విమర్శించారు.

తనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానంగానే తాను కేటీఆర్, లోకేశ్ భేటీ విషయాన్ని ప్రస్తావించాల్సి వచ్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. "నన్ను, చంద్రబాబును ఒకటేనని ప్రచారం చేస్తున్నారు. అందుకే కేటీఆర్, లోకేశ్ ఎందుకు కలిశారో చెప్పాలని అడిగాను" అని ఆయన వివరించారు. తన వ్యాఖ్యలకు నారా లోకేశ్‌తో ఎలాంటి సంబంధం లేదని, లోకేశ్‌ను చీకట్లో ఎందుకు కలిశారో కేటీఆరే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు- లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. -టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు- రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు- చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు.

# ఇదేం రాక్షసత్వం..?

(మొదటి పేజి తరువాయి)

చంద్రబాబు గారూ.. ప్రజారోగ్య రంగాన్ని, పేదల ఆరోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల తరఫున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ, వారితో కలిసి వైసీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? లాఠీచార్జ్ లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు? ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా?

మీరు స్కాములు చేస్తూ తరతరాల ప్రజల ఆస్తులైన గవర్నమెంటు మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరఫున గొంతెత్తితే అణచివేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇటు అసెంబ్లీ వెలుపలకూడా మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా? ఇది కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం?

మీరింతగా తెగబడినా ప్రజాప్రయోజనాల పరిరక్షణకోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితోపాటు యువతీయువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసనమండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయి" అంటూ జగన్ హెచ్చరించారు.

# టీడీపీలో చేరిన ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు

(మొదటి పేజి తరువాయి)

అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వారికి పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ఎమ్మెల్సీలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చేరికతో శాసనమండలిలో అధికార పార్టీ బలం మరింత పెరిగినట్లయింది.

ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు సునీల్, విజయశ్రీ, పులివర్తి నానితో పాటు ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనురాధ, చిరంజీవి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, బీటీ నాయుడు, రామ్‌గోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. వీరితో పాటు ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణ రాజు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాగా, ఈ ముగ్గురు ఎమ్మెల్సీలలో బల్లి కల్యాణ్ చక్రవర్తి పదవీకాలం 2027 వరకు ఉండగా... మర్రి రాజశేఖర్, పద్మశ్రీ పదవీకాలం 2029 వరకు ఉంది. ఇంతకుముందే వైసీపీ నుంచి జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరడం తెలిసిందే.

# ప్లాస్టిక్ రహిత ఏపీ లక్ష్యం...

(మొదటి పేజి తరువాయి)

దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి వందల ఏళ్లు పడుతోందని, మైక్రో, నానో రూపాల్లో ఇది పశువుల కడుపులోకి, చివరికి పసికందుల రక్తంలోకి కూడా చేరుతోందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, రాబోయే రెండు, మూడు నెలల్లో ఒక సమగ్ర కార్యాచరణతో ముందుకొస్తామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్‌పై పోరాటం రాజకీయ నాయకుల నుంచే మొదలుకావాలని పవన్ అభిప్రాయపడ్డారు. చిన్న కార్యక్రమాలకు కూడా విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే సంస్కృతి పెరిగిపోయిందని, దీనికి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం విజయవంతంగా అమలవుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ ఉద్యమంలో పౌరులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. సచివాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చి, గాజు సీసాల్లో నీటిని అందిస్తున్నట్లు ఉదహరించారు. 'నిర్మల్ గ్రామ పురస్కారం' తరహాలో ప్లాస్టిక్ రహితంగా మారే గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. అలాగే, బయోడీగ్రేడబుల్ ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించడంతో పాటు, సర్క్యులర్ ఎకానమీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను, పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చిస్తామని పవన్ కల్యాణ్ సభకు తెలిపారు.

# వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

(మొదటి పేజి తరువాయి)

దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు. అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళు, ఇ-ధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు.

దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్ ధన్-ఆధార్-మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ..

**, సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో తీవ్ర రాజకీయ చర్చకు దారితీసిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ విచారణ ప్రక్రియను ప్రారంభించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై స్పీకర్ దృష్టి సారించారు. ఈ విచారణలో భాగంగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలతో పాటు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలకు కూడా ఆయన తాజా నోటీసులు జారీ చేశారు. పార్టీ మార్పునకు సంబంధించి మరిన్ని వివరాలను సమర్పించాలని ఈ నోటీసుల్లో కోరారు. స్పీకర్ నుంచి నోటీసులు అందుకున్న వారిలో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉన్నారు. గతంలో స్పీకర్ పంపిన నోటీసులకు ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు ఇప్పటికే తమ సమాధానాలను సమర్పించారు. అయితే, ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాలపై బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ గత సోమవారం అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డికి రిజాయిండర్లు (వివరణకు ప్రతి వివరణ) అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు చట్టం నుంచి తప్పించుకోలేరని, ప్రజల దృష్టిలో వారు దొంగలుగా మిగిలిపోయారని వారు వ్యాఖ్యానించారు. "రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో మూటలతో దొరికి తప్పించుకున్నారు, మేము తప్పించుకోలేమా అని వీరు అనుకుంటున్నారు. ఇక్కడ తప్పించుకున్నా న్యాయస్థానం ముందు తప్పించుకోలేరు. వీరి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా ప్రజలే తీర్పు చెబుతారు" అని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. స్పీకర్ తాజా నోటీసులతో ఈ వ్యవహారం మరోసారి రాజకీయంగా వేడెక్కింది.

# నావంద్గి సీలింగ్ భూముల పై సమాచార హక్కు చట్టం కింద పిర్యాదు

## సర్వే నెంబర్ 182.. 183 కి సంబందించి పూర్తి సమాచారం ఇవ్వండి

### కేవీపీఎస్ మండల అధ్యక్షులు ఎడ్ల సురేష్

**బషీరాబాద్ సెప్టెంబర్ 19 ( ప్రజా రిపబ్లిక్)**
బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 182/183 గల సీలింగ్ భూములకు సంబందించిన సమాచారం కొరకు సమాచార హక్కు చట్టం (2005) ప్రకారం కేవీపీఎస్ మండల అధ్యక్షులు ఎడ్ల సురేష్ బషీరాబాద్ తహసీల్దార్ సాహిదా బేగం కి పిర్యాదు చేశారు.

**సమాచారం కొరకు సూచించిన అంశాలు:**

1. నవాంద్గి కి చెందిన 182/183 సర్వే నంబర్ లు గల భూములను దళితలకు ఏ సం లో ఇచ్చారు
2. 182/183 సర్వే నెంబర్ లు గల పట్టాదారుల వివరాలు
3. సీలింగ్ భూములను తిరిగి తీసుకునే సమయం లో రైతులకు ముందు గ ఇచ్చిన నోటీసులు పరిహారం వివరాలు
4. సీలింగ్ భూములను దళిత రైతుల అంగీకారం తో వ్రాత పూర్వకంగా తీసుకున్న వివరాలు
5. సీలింగ్ భూముల్లో ఎర్రమట్టి తవ్వాకలను ఏ శాఖ ల అనుమతులతో ఇస్తున్నారు.

పై అంశాల పట్ల సమాచార హక్కు చట్టం క్రింద 30రోజుల్లో సమాచారం ఇవాళ్ళని ఎడ్ల సురేష్ పిర్యాదు చేశాడు



సమాచార హక్కు చట్టం క్రింద తహసీల్దార్ కు పిర్యాదు

**దళితులను రోడ్డు పాలు చేశారు: ఎడ్ల సురేష్**



గతం లో దళితులకు బ్రతకడానికి ఎలాంటి భూములు లేని కారణం గ నావంద్గి రైతులకు సీలింగ్ భూములు ఇవ్వడం జరిగింది. కొంత మంది రాజకీయ నాయకులు మోస పూరితంగ అభివృద్ధి పేరుతో ఎలాంటి పరిహారం కూడా ఇవ్వకుండా భూములను తిరిగి తీసుకొని నావంద్గి దళితులను రోడ్డు పాలు చేశారు. సీలింగ్ భూముల పైన సమాచార హక్కు చట్టం క్రింద పిర్యాదు చేశాను.

**సీలింగ్ భూములను దళితులకే కేటాయించాలి**

**: ఎంఆర్పీఎస్ నాయకులు కృష్ణ**



గతం లో దళితులకు ప్రభుత్వం కేటాయించిన సీలింగ్ భూములను దళితులకే కేటాయించాలి. వారికీ ఎలాంటి భూములు లేకపోవడం తోనే బ్రతకడం కోసం సీలింగ్ భూముల రూపం లో కేటాయించిన భూములను తిరిగి తీసుకోవడం తో జీవనం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు కావున వారి భూములు వారికే కేటాయించాలి.

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ లో పిర్యాదు చేస్తాం**

**: శ్రీనివాస్ సీఐటీయు జిల్లా నాయకులు**



నవాంద్గి దళితులకు జరిగిన అన్యాయం పట్ల పూర్తి సమాచారం తో హైదరాబాద్ లోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ లో పిర్యాదులు చేస్తాం. నావంద్గి దళిత రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తునే ఉంటాం.

# మెడికల్ కాలేజీల నిర్మాణం చేయలేని చేతకాని వైసీపీ పాలన మీది

**కేవలం వైసీపీ కార్యాలయాలను పూర్తి చేసిన పాపం జగన్ ది**

**పిపిపికి, ప్రైవేటీకరణకు మధ్య తేడా కూడా తెలియదా?మీకు**

**మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ అంటూ వైసీపీ అసత్య ప్రచారం ఆపండి**

**పోతుల లక్ష్మీనరసింహులు**

**ఏపీ పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్**

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైసీపీ హయాంలో మెడికల్ కళాశాలలు నిర్మాణం పూర్తి చేయలేని చేతగాని వైసీపీ పాలన మీదని ఏపీ పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు పేర్కొన్నారు.కేవలం శంకుస్థాపనలు, శిలాఫలకాలు మాత్రమే వేసి తమ పార్టీ కార్యాలయాలు రాజభవనాల్లాగా నిర్మించుకోవడం మాత్రమే జరిగిందని రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ,31వ డివిజన్ ఇంచార్జ్ సాకే జయప్ప, టిడిపి బీసీ సెల్ జిల్లా




నాయకులు రామలింగ,ఫణీంద్ర,హరి, జానపాటి సత్యనారాయణలతో కలిసి పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి నేతల్లారా కాలేజీల నిర్మాణం ఎంతవరకు వచ్చిందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఏ ఒక్క కళాశాలలో అయినా ఫ్యాకల్టీని తీసుకొచ్చారా? ఒక్క ఎంబిబిఎస్ సీటు అయినా భర్తీ చేశారా? ఐదు సంవత్సరాల పాలనలో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టకుండా నిధులను మళ్లించి వైద్య విద్యార్థిని విద్యార్థుల ఆశలను అడియాసలు చేసి నేడు వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో పెనుగొండ మెడికల్ కళాశాల వద్ద ధర్నాకు పూనుకోవడం ఎంతవరకు సభమని ప్రశ్నించారు. అనంతపురం నగరంలో స్థానిక హెచ్ ఎల్ సి ఆఫీసు వద్ద వైసీపీ జిల్లా కార్యాలయం వేగంగా నిర్మాణం చేసిన పాపం వైఎస్ జగన్ దని ఎద్దేవా చేశారు. అనంతరం రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణంలో ఎందుకు ఆలస్యం చేశారో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. పిపిపి విధానం వలన బిల్డింగు,ఇన్ఫ్రా వరకు మాత్రమే ప్రైవేటు వారి పని అని, కాలేజీల మేనేజ్మెంట్ మొత్తం ప్రభుత్వానిదేనని తెలిపారు. మొదటి పేజ్ లో పులివెందుల, ఆదోని,మార్కాపురం, మదనపల్లెలో నిర్మాణాలు, సౌకర్యాలు, ఎంబీబీఎస్ సీట్లను కేటాయించి అందుబాటులోకి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఫేస్ టులో పెనుకొండ, పాలకొల్లు,అమరాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కాలేజీలను అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. వైసిపి పాలనలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం నిధులు అరకొరగా ఖర్చు చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15 నెలల్లోనే 516 కోట్లతో మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే మెడికల్ కళాశాలల అభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా, వైద్యం, సంక్షేమ పథకాలను అందించి మన్ననలను పొందుతుందన్న అక్కసుతో వైసీపీ నేతల అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కూటమి నాయకులుగా వాటిని అడుగడుగునా అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు.

# ఈనెల 24 న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా చలో విజయవాడ

**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 19, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం నాడు,బలవంతపు భూసేకరణ ఆపాలని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం ఓర్వకల్లు మండలంలో ఉయ్యాలవాడ ఇతర గ్రామాలలో జరిగింది ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మరియు కర్నూలు జిల్లాలో బలవంతంగా రైతుల ఆమోదం లేకుండా గ్రామ సభలు నిర్వహించకుండా విచ్చలవిడిగా రైతుల భూములను సేకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో అనేక ప్రాంతాలలో చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు



లేని సోలార్ ప్రాజెక్టుల కోసం రైతుల ఆమోదం లేకుండా రైతులను భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా భూములను లాక్కుంటే సహించబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు భూసేకరణ జరిగిన ప్రాంతాల్లో అతి తక్కువ నష్టపరిహారం ఇచ్చి అంతేకాకుండా రైతులకు ఉన్న భూముల కంటే తక్కువ భూమికి పరిహారం ఇస్తున్నారని విమర్శించారు, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతుల భూములను బలవంతంగా కాకుండా రైతుల ఆమోదంతో 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతుల భూములకు నష్టపరిహారం వ్యవసాయ కార్మికులకు పునరావాసం కల్పించి భూసేకరణ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ నెల 24 వ తారీఖు బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా చలో విజయవాడ కార్యక్రమం ఉంటుందని ఆ కార్యక్రమానికి భూ బాధితులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారత, జరగాలంటే, ముందు మహిళలు, సురక్షితంగా ఉండాలి కదా?

**ఐ హెచ్ ఆర్ సి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పర్యావరణ వేత్త, ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర ముఖ్య సలహాదారులు అనిసాపాషా**

**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 19, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం నాడు,ఇటు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చాలా గ్రాండ్ గా మహిళా సాధికారత, మహిళా వికాస్ ,మహిళా విద్య, మహిళా ఆరోగ్యం, మహిళా అభివృద్ధి, అంటూ భిన్నమైన కార్యక్రమాలు చేస్తూ, ప్రసంగాలు ఇస్తూ ,ఫోటోలు ఇస్తూ, కార్యక్రమాలను విజయవంతంగా ముగిస్తున్నారు. కానీ ఇదంతా జరగాలంటే, ముందు మహిళలు, అమ్మాయిలు, సురక్షితంగా ఉండాలి కదా? బ్రతికి ఉంటే కదా ,నారీ వికాసం ,మహిళా సాధికారత, మహిళా అభివృద్ధి, జరిగేది. క్షణక్షణం, అడుగడుగునా, అమ్మాయిలు, మహిళలు అత్యాచారాలకు గురవుతున్నారు, చంపబడుతున్నారు, మరి అలాంటప్పుడు నారి సురక్షితంగా ఉండి, స్వశక్తి పరివారం ఎలా నిర్మించగలదు .కేంద్రంలో బిజెపి పాలనలో అమ్మాయిల మీద ఎన్నో అఘాయిత్యాలు జరిగాయి. అత్యాచారాలు చేసిన నిందితులు బెయిల్ పై వచ్చి రాజకీయంగా, పదవులు ,పురస్కారాలు పొందుతున్నారు. ప్రభుత్వం దృష్టిలో ఒక ఆడపిల్ల జీవితంకు ఉన్న విలువ ఏమిటి ఒక మహిళ అధ్యక్షురాలుగా కోరుకుంటున్నాను, దయచేసి చట్టాలను కఠిన తరం చేయండి. మహిళలకు న్యాయం కల్పించి నిందితులను సమాజ బహిష్కరణ చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం శాలువాలు కప్పి పదవులు ఇస్తున్నారు .ఒక సంఘటన నా దృష్టికి వచ్చింది. అనంతపురంలో సనా ఫాతిమా అనే 11 ఏళ్ల బాలికను, ఒక మత పెద్ద అని సమాజంలో చెలామణి అయ్యే ఒక వ్యక్తి , ఇంట్లో పని కోసం అని చెప్పి అమ్మాయిని తెచ్చుకొని ఇంట్లో పెట్టుకొని ,భార్య లేని సమయంలో తన కామ వాంఛ తీర్చుకొని, ఆ అమ్మాయిని గర్భవతిని చేశాడు .అమ్మాయికి న్యాయం జరిపించాలని ముస్లిం సమైక్యవేదిక ముందుకు వచ్చి, అరెస్టు చేయించి నష్టపరిహారం కట్టమంటే, అతను బెయిల్ మీద బయటకు వచ్చి , అమ్మాయికి ఇచ్చే డబ్బులు నేను పోలీసులకు ఇస్తాను అమ్మాయి ఇవ్వను అంటే అప్పుడు అమ్మాయికి న్యాయం చేయించడం కొరకు మనం నిత్యం అసహ్యించుకునే చిన్నచూపు చూసే హిజ్రాలు అమ్మాయి విషయం విని, వాళ్ల మనసు కరిగి, అమ్మాయికి న్యాయం కల్పించడం కోసం రంగంలోకి దిగారు. ప్రతిరోజు నిందితుడి ఇంటి దగ్గరికి వెళ్లి అతని ఇంటిని రౌండ్ ఆఫ్ చేసి, చివరకు అతను అమ్మాయికి న్యాయం చేస్తానని ఒప్పుకునే వరకు వదిలిపెట్టలేదు. ఈ



సంఘటన ద్వారా నాకు అనిపించింది, ఏంటంటే హిజ్రాల రూపంలో మానవత్వం ఇంకా మిగిలి ఉంది .మనం నిత్యం చిన్నచూపు చూసే హిజ్రాలు డబ్బు కోసం అమ్ముడుపోకుండా అమ్మాయికి న్యాయం కల్పించారు కాబట్టి నేను వాళ్లకు మనస్ఫూర్తిగా మహిళలు అందరి తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను కాబట్టి నేను రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కోరుకునేది ఒకటే .అమ్మాయిలకు అన్యాయం జరిగినప్పుడు, వాళ్లని ఎటువంటి ఇబ్బంది పాలు చేయకుండా, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, పనిచేసే ఒక మంచి వ్యవస్థను తీసుకొని రండి .పోలీస్ వ్యవస్థ మహిళలకు సహకరించడం లేదు, పరిస్థితి ఇలాగే కొనసాగితే పరిణామాలు వేరే విధంగా తయారవుతాయి. మహిళల మాన ప్రాణాలను రక్షణ కల్పించండి. అని డిజిపి ని కోరుకుంటున్నాను త్వరలోనే ఈ విషయంలో డిజిపి ని కూడా కలవాలనుకుంటున్నాను.

# ప్రైవేట్ స్కూల్ ఆకస్మిత తనిఖీలు చేసిన డిఈఓ

**నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్ల ను సీజ్ చేయాలి**

**స్కూల్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 19, (రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూర్ పట్టణంలో ఉన్న నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు రవీంద్ర భారతి, ముబారక్, శ్రీరామ వంటి ప్రైవేటు పాఠశాలలపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) శ్యాముల్ పాల్ ఆకస్మిక విచారణ చేపట్టారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మొన్న కర్నూల్ లో కీర్తి స్కూల్లో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అదనపు తరగతి గదులకు పర్మిషన్ తీసుకోవాలని అలాగే సౌండ్ పొల్యూషన్ సర్టిఫికెట్ ఫైర్ సర్టిఫికెట్ మరియు మున్సిపల్ అనుమతులు కచ్చితంగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులకు, వ్యాన్లకు, టాటా ఏసీలు, ఆటోలకు, ఆర్టీఏ డిపార్ట్మెంట్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఆదేశించారు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి పట్టణంలోనే నవోదయ గురుకుల సైనిక్ కోచింగ్ సెంటర్లను సుమారు 20 మంది సిబ్బందితో ఆకస్మిక తనికి చేపట్టి విద్యార్థుల హాజరు విద్యార్థులు మౌలిక సదుపాయాలు గురించి విచారించి కోచింగ్ సెంటర్ల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ఉదయ్ శేఖర్, ఖాజా కృష్ణ, రఘు, ఆఫ్రిది, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఆర్యన్ చందు ప్రేమ్ కుమార్ వీరేష్ ప్రసాద్ మెహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.



# పాములపాడులో టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాములపాడు సెప్టెంబర్ 19 రిపబ్లిక్ న్యూస్:-**ఈరోజు మండల కేంద్రమైన పాములపాడులో మన రాయలసీమ ముద్దుబిడ్డ, నందికొట్కూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నందికొట్కూరు నియోజవర్గ యువ నాయకుడు కురువ.రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ %డ% తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువ నాయకుడు కురువ.రమేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ ను కట్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని సంతోషంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ కురువ.వెంకటేశ్వర్లు, నారాయణ, అన్వర్, వెంకటస్వామి, ఈశ్వర్, బీరయ్య, సునీల్, ఆలీ, నాగరాజు, షేక్షావలి, వెంకటేశ్వర్లు, మల్లి, అశోక్, శివ, నాగస్వామి తదితరులు పాల్గొని, వేడుకలను విజయవంతం చేశారు.

# వేంపెంట గ్రామ పెరుమాల్ల.శ్రీకాంత్ పార్థివ దేహానికి,నివాళులు

**కుటుంబానికి 5వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ**

**- సంతాపం తెలిపిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు**

**పాములపాడు సెప్టెంబర్ 19 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్త పెరుమాల్ల.శ్రీకాంత్ (29)మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి, నివాళులు అర్పించడం జరిగింది. సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున ఆమె 5000/–రూపాయలు బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. తెలుగుదేశంపార్టీ కోసం చాలా కష్టపడ్డ కార్యకర్త–శ్రీకాంత్ చనిపోవడం పార్టీకి తీరని లోటు అని టేకూరి.రామసుబ్బమ్మ తెలిపారు. ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, సుబ్బరావు, బోనపల్లె వినయ్, నెత్తికొప్పుల రత్నాకర్, దార జీవన్న, దార ప్రసన్న, బోనపల్లె సురేష్, మొగిలి శ్రీను,దార కిరణ్, స్వాములు, దాసరి శ్రీకాంత్, దాసరి సాలన్న తదితరులు పాల్గొన్నారు.



# జి ప్లస్ గృహాల్లో కరెంటు, తాగునీరు కల్పించాలి

## -సీపీఎం డిమాండ్



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 12, (రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు పట్టణంలోని జి ప్లస్ గృహాల్లో కరెంటు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. సీపీఎం నాయకులు అబ్దుల్లా మాట్లాడుతూ, 12 ఏళ్ల క్రితం టీడీపీ ప్రభుత్వం నిర్మించిన ఈ గృహాల్లో ఇప్పటికీ సమస్యలున్నాయని, ఏ–33,ఏ–34 బ్లాకుల్లోని ప్రజలు కరెంటు, తాగునీటి ఇబ్బందులతో పాటు విషపురుగులు తిరుగుతున్నాయని ఆరోపించారు. నాయకులు వచ్చి వెళ్తున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని, వెంటనే స్పందించి కాల్వలు ఏర్పాటు చచేసి, ముళ్ళ కంపులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# రక్షణ కల్పించి స్థలం కాపాడండి

## -కడిమెట్ల తిరుమలరెడ్డి



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
తన సొంత స్థలంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేశారని, విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఎమ్మిగ నూరు మండలం కడిమెట్ల గ్రామానికి చెందిన తిరుమల్ రెడ్డి వాపోతున్నాడు.ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ కడిమెట్ల గ్రామ సర్వే నెంబర్ 392లోని గ్రామకంఠం భూమిలో ఐదు సెంట్లు రెవెన్యూ అధికారులు తన పేరున రికార్డు ప్రకారం ఇచ్చారన్నారు. అయితే ఇందులో నాలుగు సెంట్లలో ఇళ్లు నిర్మించి సెంట్ స్థలం ఖాళీగా ఉంచుకున్నట్లు వాపోయాడు. అయితే ఏళ్ల తరబడి తాను ఎర్రకోట కుటుంబం వెంటే ఉండేవాడినని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలోకి చేరానన్నాడు. దీంతో ఎర్రకోట కుటుంబం తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, తన సెంట్ స్థలంలో రాత్రికి రాత్రే అనుచరులతో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయించారన్నారు. ఏళ్ల తరబడి లేని సమస్య ఇప్పుడు పార్టీ మారినందుకే నా స్థలంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేసి కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర పన్నుతు న్నాడని ఆరోపించారు. నాకు పోలీస్ అధికారులు రక్షణ కల్పించి నాకు ప్రాణహని నుండి కాపాడాలని కోరారు అన్నారు.

# ఇద్దరు చైన్‌స్నాచర్లు అరెస్ట్

## రూ. 35 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలుస్వాధీనం -జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్

**అనంతపురం క్రైమ్, సెప్టెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారి వద్ద నుంచి 300 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ శుక్రవారం అనంతపురం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ ఇద్దరు స్నేహితులు క్రికెట్ బెట్టింగ్, పేకాట, తదితర వ్యసనాలకు ఆలవాటుపడి అప్పులు చేసి, ఆ అప్పులు తీర్చడానికి, వ్యసనాల కోసం చైన్ స్నాచింగులు, నకిలీ నోట్ల తయారీ, చలామణి కి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఇద్దరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి ద్విచక్ర వాహనంపై వెళ్తూ .. శివారు ప్రాంతాలు, జన సంచారం లేని ప్రదేశాలలో మహిళలను టార్గెట్ చేసి చైన్ దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు.. ఊరి బయట, జన సంచారం లేని ప్రాంతాలలో మహిళల మెడలో ధరించిన చైన్లను లాక్కెళ్లి ,ఇలా దొంగలించిన బంగారును విక్రయించి వచ్చిన సొమ్మును జల్సాలకు ఉపయోగించుకుంటారని తెలిపారు.. ఎలాగైనా డబ్బు సంపాదించాలనే దురాశతో కలర్ ప్రింటర్ ద్వారా నకిలీ నోట్లు తయారు చేయడం మొదలుపెట్టారన్నారు. లాంగ్ నోట్ బుక్ లలోని వైట్ పేపర్లు తీసుకుని వాటిల్లో ఒరిజినల్ కరెన్సీ నోట్లను జిరాక్స్ చేసి చెలామణి చేసేవారన్నారు.








### అరెస్టు చేసిన అంతర్రాష్ట్ర నిందితుల వివరాలు

ఎమ్ .జస్వంత్ (25)పాత ఎస్.సి కాలనీ, కంబదూరు మండల కేంద్రం అనంతపురం జిల్లా, కంబదూరు భోగం రాజు (21) ఆర్ డి టి కాలని, చెక్ పోస్ట్ దగ్గర, కంబదూరు మండల కేంద్రం అనంతపురం జిల్లా వీరిద్దరిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం ఈ వ్యవహారంలో జశ్వంత్ కీలక నిందితుడు. ఇతనిపై ఇదివరకే 06 కేసులు ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాల నుండీ కర్నాటక రాష్ట్రం పావగడ, అనంతపురము జిల్లా ప్రాంతాలలో వివిధ పోలీసు స్టేషన్ లలో కేసులు నమోదయ్యాయన్నారు. దీంతో జిల్లాలో చైన్ స్నాచర్లపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. పుట్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సత్యబాబు, అనంతపురము సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు శేషగిరి, జయపాల్ రెడ్డి, వలి బాషు, ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి, లు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారంతో వీరిని పుట్లూరు మండలం శెనగల గూడూరు గ్రామ సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద శుక్రవారం నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం వారి వద్ద నుంచి రూ. 35 లక్షల విలువ చేసే 304 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 35,500 వేల నగదు, నకిలీ 500 రూపాయల నోట్లు మరియు ప్రింటర్, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకున్న పోలీసు బృందాలకు జిల్లా ఎస్పీ పి. జగదీష్ రివార్డ్ లు ఇచ్చి అభినందించారు.

# జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి

**ప్రత్యేకంగా మెగా సోలార్ ప్రాజెక్టు నెలకొల్పండి**

**పరిశ్రమ ఏర్పాటుకు అవసరమయ్యే భూములు నియోజవర్గంలో అందుబాటులో ఉన్నాయి**

**జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుపై అసెంబ్లీలో ప్రస్తావించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి అనంతపురం జిల్లా పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని ఈ ప్రాంతంలో అందుకు అవసరమైన తగినన్ని భూములు ఉన్నాయని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లా కర్ణాటక రాజధాని బెంగళూరుకు మరి ముఖ్యంగా అంతర్జాతీయ విమానాశ్రయానికి అత్యంత సమీపంలో ఉండడం వల్ల ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన ప్రాంతమని ఎమ్మెల్యే సింధూర రెడ్డి శుక్రవారం శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమల ఏర్పాటు పై ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నియోజకవర్గం లోని కప్పలబండ పంచాయతీలో ఏపీఐఐసీ ద్వారా 2017 లో ఎకరా 11.74 లక్షల తో 104. 64 ఎకరాలను అప్పటి టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అప్పటి మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో పరిశ్రమలు ఏర్పాటుకు భూముల సేకరించారు. పుట్టపర్తి మండలం కప్పలబండ పంచాయతీలో సూక్ష్మ చిన్న , మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు కోసం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఎన్ని పరిశ్రమలు నెలకొల్పారు ఎంతమందికి అనుమతులు ఇచ్చారు ఇంకా ఎంత మిగులు భూమి ఉందో తెలపాలని ప్రభుత్వం ద్వారా సంబంధిత పరిశ్రమల శాఖ మంత్రి వెల్లడించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. అదేవిధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న ఎస్సీ ఎస్టీ వర్గాలతో పాటు ప్రత్యేకంగా మహిళలకు ప్రభుత్వం ద్వారా పరిశ్రమలకు రాయితీలు, విద్యుత్ రాయితీ వంటి సౌకర్యం కల్పించే అవకాశాలు ఉన్నాయా అని అడిగారు.

వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా 2008 నుంచి 2009 మధ్యకాలంలో పుట్టపర్తి నియోజకవర్గం లోని అమడగూరు ప్రాంతంలో లక్ష కోట్లతో 65 వేల ఎకరాలలో సుమారు 60 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సైన్స్ సిటీ ఏర్పాటు చేస్తామని ఆనాటి ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు హామీ



ఇచ్చి ఏపీఐఐసీ ద్వారా సుమారు 402 ఎకరాలు ప్రభుత్వం ద్వారా సేకరించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏపీఐసీ ద్వారా సేకరించిన భూములతో పాటు ప్రైవేట్ పరంగా ఎంతో అనుకూలమైన భూములు చౌక ధరకు లభించే అవకాశం ఉందని ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిని కోరుతున్నానన్నారు. బెంగళూరుకు అత్యంత దగ్గరగా ఉండడంతోపాటు మిగతా ప్రాంతాల కంటే ఈ ప్రాంతంలో తక్కువ ధరకే భూములు లభించే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రభుత్వం ద్వారా మెగా సోలార్ ప్రాజెక్టు ఏమైనా నెలకొల్పే అవకాశాలు ఉన్నాయా ?అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వం ద్వారా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిని ప్రత్యేకంగా కోరారు.

# పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలి

**అనంతపురం జేఎన్టీయూ, సెప్టెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** సమాజంలో ఉన్న సంపన్న కుటుంబాలు పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలని రాష్ట్ర అర్ధ గణాంక శాఖ జాయింట్ డైరెక్టర్ బసవరాజు కోరారు. అలాగే

క్షేత్రస్థాయిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగసిబ్బంది కృషి చేయాలని తెలిపారు. శుక్రవారం ఉదయం అనంతపురంలోని జె.ఎ.న్. టి. యూ ఎన్టీఆర్ ఆడిటోరియంలో జిల్లా ప్రణాళికశాఖ ఆధ్వర్యంలో ఇదివరకే ఎంపిక చేసిన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి పి -4 కార్యక్రమంపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి విజయవాడ నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర అర్ధ గణాంక శాఖ జాయింట్ డైరెక్టర్ ,బసవరాజు, కె.పి.ఎం.జి ప్రతినిధి సందీప్

సమల్ పాల్గొని శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ బసవరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పి- 4 మోడల్ సర్వేను నిర్వహించి రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వాళ్లను గుర్తించి వారిని ఉన్నతంగా స్థిరపడే విధంగా చర్యలు చేపట్టిందని తెలిపారు. అలాగే ఇందులో భాగంగాఅర్హులకు ప్రభుత్వపథకాలుఅందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యంగా క్షేత్రస్థాయిలో గ్రామ, వార్డు ,సచివాలయ సిబ్బంది పి- 4 ( ప్రభుత్వ, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్ ) కార్యక్రమంను విజయవంతం చేయుటకుబాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.

ప్రస్తుతం ఇక్కడ శిక్షణ పొందిన వారందరూ మండల స్థాయిలో పి- 4 ముఖ్య ఉద్దేశం విధానం అయిన సమాజంలోని సంపన్న కుటుంబాలు పేద కుటుంబాలకు మద్దతు ఇవ్వడం




దీనిలో భాగంగా సమృద్ధి ఉన్న కుటుంబాలు తమ ఆదాయంలో కొంత భాగాన్ని పేద ప్రజలకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చు అనే విషయాలను అవగాహన కల్పించి సత్ఫలితాలు సాధించాలని కోరారు. సమాజంలో సంపదలో ఉన్నత స్థితిలో ఉన్న వారిలో 10 శాతం మంది అట్టడుగున్న వారిలో 20 శాతం మంది పేదలను దత్తత తీసుకోవాల్సిఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఒత్తిళ్లు లేవని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి సంపదలో ఉన్నత స్థితిలో ఉన్నవారు సహకరించాలని జాయింట్ డైరెక్టర్ కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన అంశాలను గ్రామ, వార్డు ,సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఆర్థిక స్తోమత కలిగిన వారికి విస్తృతంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అట్టడుగులో ఉన్న పేదల సాధికారత కోసమే ఈ కార్యక్రమం రూపొందించబడినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమం ఈనెల 16 నుండి 20 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఒక వినూత్నంగా ఈ కార్యక్రమం అమలు చేసి 2029 నాటికి పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. గత మార్చి 30న ఉగాది పండుగ పర్వదినమున రాష్ట్ర ముఖ్యమంత్రి ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1



కోటి 30 లక్షల మంది నిరుపేదలను గుర్తించి ఇప్పటివరకు 21 లక్షల నిరుపేద కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మార్గదర్శులకు, బంగారు కుటుంబాలకు వారధిగా సేవలందించాలని తెలిపారు. ఇందులో వారికి కేటాయించిన క్లస్టర్లలో దాదాపు 40 కుటుంబాలను సమన్వయం చేసుకుంటూ వారిచ్చే ప్రోత్సాహ సహకారాలు బంగారు కుటుంబాలకు అందే విధంగా, అలాగే బంగారు కుటుంబాలు సంతృప్తి చెందే విధంగా కృషి చేయాలని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల సహాయంతో ఈ పథకం అమలు చేయబడుతుందని ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థలు ధనిక వ్యక్తులు సామాజిక సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. తద్వారా యువతలో నైపుణ్య అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడే అవకాశం ఉంటుందన్నారు.దీనికి సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు సర్వే ద్వారా గుర్తించడం జరిగిందని ఇందులో నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక శాఖ ఎస్ ఓ గిరిధర్ , తాతిరెడ్డి , నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెనకచర్ల డాం గేటు కాలువ వద్ద గంగా పూజ నిర్వహించిన గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గార్లదిన్నె మండలం పెనకచర్ల డాం వద్ద ఉత్తర కాలవ నుండి పామిడి మండలానికి నీటిని విడుదల చేయడం జరిగింది.. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ కాలువ గేట్ వద్ద గంగా పూజ నిర్వహించి నీటిని విడుదల చేయడం జరిగింది,అనంతరం యువ నేత గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ 500 టిఎంసి సామర్థ్యం గల ఉత్తర కాలువకు ఈరోజు 200 టీఎంసీల నీటిని విడుదల చేయడం జరిగిందని తద్వారా రైతన్నలకు దాదాపుగా 30 వేల ఒక వంద ఎకరాలకు సాగునీటిని



అందించడం జరిగిందని ఈ నీటిని ఉపయోగించుకొని రైతన్నలు అందరూ చక్కగా పంటలు పండించుకోవాలని రైతన్నకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని ఈ సందర్భంగా యువ నేత గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉత్తర కాలువజిల్లా చైర్మన్ రాజా రెడ్డి, వైస్ చైర్మన్ ఓబుళపురం వెంకటేష్,కత్రిమల ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ,సురేష్ రెడ్డి, రామాంజినేయులు నాయక్, బొమ్మ మోహన్, రాజేష్ నాయక్, రమేష్ నాయక్, వడ్డే ఆనంద్, కాయల మహేష్, పల్లె శ్రీనివాసులు, ఓబుళయ్య, కిషోర్,మరియు పామిడి మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# స్కోడ్ వేస్ జలది ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో నర్సరీ లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం




**గుత్తి సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలంలో స్కాడ్ వేస్ ఎన్జీవో వారి ఆధ్వర్యంలో వాబీటెక్ వారి సహకారం తొ నర్సరీ లబ్ధిదారులకి శిక్షణ మొక్కల పెంపకమ్ నందు తిసుకొవల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగినది మరియు లబ్ధిదారులకు పనిముట్లను ఉచితంగా పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కేటాయించిన గ్రామాలలో కొత్తపేట లచ్చనపల్లి, ధర్మాపురం చెట్నేపల్లి, బసినేపల్లి, బసినేపల్లి తండా గ్రామాల నుండి ఎంపికైన లబ్ధిదారులు మరియు టీమ్ లీడర్ బాలాజీ లచ్చనపల్లి మాజీ సర్పంచ్ సుంకన్న కొత్తపేట ఇసాక్ చెట్నెపల్లి రామాంజనేయులు మరియు గోవింద నాయక్ బసనేపల్లి తండా మరియు ఫీల్డ్ అసిస్టెంట్ జాకీర్ భాష ,కలందర్ భాష ,శివకుమార్ ,తన్వార్, ఫీల్డ్ అసిస్టెంట్స్, రైతులు పాల్గొన్నారు

# కొత్త ఈ-పాస్ యంత్రాల పంపిణీ ప్రారంభం

## జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**శ్రీ సత్యసాయి కలెక్టరేట్, సెప్టెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాకు సంబంధించి మంజూరు చేసిన 1367 కొత్త ఈ-పాస్ యంత్రాలను శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ లాంఛనంగా డీలర్లకు యంత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు డివిజన్ వారీగా షెడ్యూల్ ప్రకటించి, పాత యంత్రాలను తిరిగి స్వీకరించి వాటికి కొత్త ఈ-పాస్ యంత్రాలను అనుసంధానం చేశామన్నారు. ఇందుకు సంబంధించి గత రెండు రోజులుగా మండలాల వారీగా ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త యంత్రాల్లోని సౌకర్యాలను అధికారులచే డీలర్లకు వివరించారు.కొత్త ఈ-పాస్ యంత్రాల ద్వారా కార్డు దారుడి కళ్ళు స్కాన్ చేసి, స్మార్ట్ కార్డు స్వైప్ చేసి, లేదా వేలిముద్రల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయవచ్చున్నారు.ఈ ఆధునిక సదుపాయాల వల్ల ఫెయిల్యూర్ కేసులు గణనీయంగా తగ్గడంతోపాటు రేషన్ సరుకులు వేగంగా, సులభంగా అందజేయగలుగుతున్నారని తెలిపారు.ఇకపై సెప్టెంబర్ 26వ తేదీ నుండి 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులకు రేషన్ సరుకులు అందజేయడముతో జిల్లా వ్యాప్తంగా 1367 చౌక ధరల దుకాణాలలో ఈ-పాస్ యంత్రాల వినియోగం అధికారికంగా ప్రారంభం కానుందని ఆయన పేర్కొన్నారు.



# రసాయనం మందులు వాడకం తగ్గించాలి

**గుత్తి సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం కొత్తపేట గ్రామంలో ఇండి గ్యాప్ (గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్) పొలంబడి గుత్తి ఏ డి ఏ వెంకటరాముడు ఆధ్వర్యంలో లో జరిగింది.రసాయన మందులు వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతులు పాటించి మేలైన మరియు నాన్యమైన పంట తీయడమే లక్ష్యం అని రైతుసోదరులందకి తెలిపారు.30 మంది రైతులతో ఈ గ్యాప్ పొలంబడి నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ పొలంబడి నిర్వహించడం లో వ్యవసాయశాఖ తో గుత్తి కి సంబందించిన గౌతమిపూరి ఎఫ్ పి ఓ అనుసంధానం అయి పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో గుత్తి వ్యవసాయ అధికారి ముస్తాక్ అహమ్మద్ ఎఫ్ పి ఓ ప్రెసిడెంట్ గోపాల్ అసిస్టెంట్స్ వెంకటేష్ శ్రీనివాస్ మరియి వ్యవసాయశాఖ ఎంపీఓ లు రాజ్యలక్ష్మి, అరుణ కొత్తపేట రైతుసోదరులు పాల్గొన్నారు



# చలో మెడికల్ కాలేజీ కార్యక్రమం

**భారీగా తరలివచ్చిన విద్యార్థులు, యువకులు -మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్**

**చంద్రబాబుకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు**







**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** పెనుకొండ మెడికల్ కాలేజీ పనులు పరిశీలించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు జక్కంపూడి రాజా , వైయస్ఆర్ సీపీ యువజన విభాగం అధ్యక్షులు, జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ , అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి , హిందూపురం పార్లమెంటు పరిశీలకులు రమేష్ రెడ్డి , రాప్తాడు సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి , మడకశిర సమన్వయకర్త లక్కప్ప , హిందూపురం సమన్వయకర్త డిఎన్ దీపిక , కదిరి సమన్వయకర్త మక్బుల్, ఉరవకొండ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, వైఎస్ఆర్సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రా రెడ్డి , జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వశీం, పార్టీ ముఖ్య నాయకులు యువజన విద్యార్థి విభాగాల అధ్యక్షులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు ఆత్మీయ సత్కారం

## -యం.యం.డి ఇమామ్



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లాకు ఉత్తమ సేవలందించి బాపట్ల జిల్లాకు బదిలీపై వెళ్తున్న డాక్టర్ వి.వినోద్ కుమార్ ఐఏఎస్ కి శుక్రవారం ప్రభుత్వ జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు యం.యం.డి.ఇమామ్ స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో ఆత్మీయంగా కలసి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఒక వైపు పరిపాలన, జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ మరొక వైపు అతి తక్కువ కాలంలోనే తన మార్కును చూపిస్తూ అన్ని వర్గాల ప్రజలకు ఉత్తమ సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లాకు అవార్డులను తీసుకొచ్చి ప్రజలలో మంచి పేరును స్వంతం చేసుకున్న ఓ మంచి జిల్లా కలెక్టర్ గా మీ సేవలు అభినందనీయం, ఆదర్శనీయం అన్నారు. ఎక్కడున్న కుటుంబ సభ్యులతో ఎల్లపుడు సంతోషంగా ఉంటూ ఆయా జిల్లాలలో ఉత్తమ సేవలు అందించి మరింత ఉన్నత స్థాయి బాధ్యతలను చేపట్టాలనీ ఆయన ఆకాంక్షించారు. తన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో “అనంత గుడ్ సమరితన్ అవార్డు” (ఉత్తమ సేవా అవార్డు)ను అందజేసి ప్రోత్సహించిన సందర్భం మరువలేనిది అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మరింతగా ప్రజలకు సేవలు అందిస్తూ రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని తన సహకారం ఎక్కడున్న ఎల్లపుడు తనకు ఉంటుందని యం.యం.డి.ఇమామ్ కి ఆయన అభినందనలు తెలిపారు. తనకు అండగా నిలిచినట్టుగా ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఆనంద్ కి సహకరించాలని తెలిపారు.

## దసరా మహోత్సవాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన కలెక్టర్



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్19 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ దసరా మహోత్సవాల ఏర్పాట్లను శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. హోల్డింగ్ పాయింట్లు, క్యూ లైన్లు, పార్కింగ్, భద్రత, స్నాన ఘట్టాలు, కేశఖండనశాల వంటి ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 15 లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆధునిక సాంకేతిక పర్యవేక్షణతో సమన్వయం కల్పించనున్నట్లు తెలిపారు.

## అమ్మవారి దసరా మహోత్సవాలకు పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ఆహ్వానం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్19 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 22 నుంచి ప్రారంభమయ్యే శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవా లకు హాజరు కావాలని కోరుతూ, ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఆహ్వానించారు. శుక్రవారం శాసనసభ విరామ సమయంలో ఉప ముఖ్యమంత్రి వర్యులను కలిసిన ఈవో, ఆహ్వాన పత్రికతో పాటు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ కు వేద ఆశీర్వచనాలు అందించారు.

## పోచమ్మ దేవస్థాన కమిటీ ఎన్నిక



**రాయికల్ రూరల్ సెప్టెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో పోచమ్మ దేవస్థాన కమిటీ ఎన్నికలు జరిగాయి అధ్యక్షులు సోమ వెంకటేష్ ఉపాధ్యక్షులు సుందరగిరి మురళి గౌడ్ క్యాషియర్ దుంపల నరసారెడ్డి సెక్రటరీ మర్రి రాజిరెడ్డి కార్యదర్శి పిసరి రాములు లను ఎన్నుకున్నారు

## మందుల పంపిణి




**రాయికల్ రురల్ సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ సుష్మ సూచన మేరకు స్వచ్ఛత ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భూపతిపూర్ గ్రామం లో ప్రజలకు వర్ష కాల సమయంలో అనారోగ్య సమస్యలు మరియు వివిధ రకాల అంటు వ్యాధులు రాకుండా ఉండటానికి ఏఎన్ఎం జలజ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ హరికృష్ణ ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జక్కుల సాగర్, ఆశ వర్కర్లు రాధ,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్19 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గంలోని దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పోరుగంటి నరసింహారావు, చందర్లపాడు మండల అధ్యక్షులు గుత్తా బాలకృష్ణ, సీనియర్ నాయకులు మహంకాళి కోటేశ్వరరావు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ వేపూరు నాగేశ్వరరావు, హాస్పిటల్ సూపరింటెండెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.
నందిగామ పట్టణ బీజేపీ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి రాఘవ, హాస్పిటల్ కమిటీ సభ్యులు ఎర్రగొర్ల లక్ష్మణ్ %a% సతీమణి, సీనియర్ నాయకులు కేదార్ శర్మ, మొక్కపాటి నరసింహారావు, నరేంద్ర, రమాదేవి హాజరయ్యారు. కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కొత్త సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

## న్యూడ్ వీడియో కాల్స్ తో మోసాలు

**వీడియో కాల్స్ తో అక్రమాలకు పాల్పడిన ముగ్గురు నిందితులు అరెస్ట్**

**జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు లు సంపాదించాలని సోషల్ మీడియాలో వీడియో కాల్స్ తో అక్రమాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులు. తక్కువ ధరకే పొలాలు అమ్ముతామని మోసాలు.**

**కర్నూల్ టూ టౌన్ పిఎస్ లో నిందితుల వివరాలు వెల్లడించిన. కర్నూల్ టూ టౌన్ సీఐ నాగరాజరావు.**






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 19)**
మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. చిక్కిరి మల్లేశ్, వయస్సు 27 సం,, తండ్రి పేరు చిక్కిరి సత్తయ్య, ఇంటి నంబరు-3-138, బలరాం నగర్, కల్వకుర్తి టౌన్, నాగర్ కర్నూలు జిల్లా, తెలంగాణ రాష్ట్రము, పెరుమాళ్ల మేరీ, వయస్సు 26 సం,, భర్త పేరు చిక్కిరి మల్లేశ్, తండ్రి పేరు పెరుమాళ్ల రామస్వామి, %ఎ.చీూ%. 3-138, బలరాం నగర్, కల్వకుర్తి గ్రామమ, నాగర్ కర్నూలు జిల్లా, తెలంగాణ రాష్ట్రము, మొల్గరి మల్లిక ఏ లిల్లీ, వయస్సు 33 సం,, భర్త: మొల్గరి మల్లేశ్, సొంత ఊరు కమ్మ గూడెం, మర్రిగూడ మండలం, నల్గొండ జిల్లా, ప్రస్తుతము కల్వకుర్తి గ్రామము, నాగర్ కర్నూలు జిల్లా, తెలంగాణ రాష్ట్రము
పై తెలిపిన ముద్దాయిలు అందరూ కలిసి, జంసాలకు అలవాటు పడి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని అత్యాశతో అక్రమంగా డబ్బులు సంపాధించాలనే కుట్ర పన్ని, సంయుక్తరెడ్డి అనే పేరుతో ఒక ట్విట్టర్ అక్కౌంట్ ఓపెన్ చేసి, న్యూడ్ వీడియో కాల్స్ పేరుతో ప్రజల నుండి డబ్బులు వసూలు వసూలు చేస్తున్నారు, అలాగే కర్నూలు టౌన్ లోని ఒక వ్యక్తిని కూడా ట్రాప్ చేసి న్యూడ్ వీడియో కాల్స్ మాట్లాడి, అతడిని నమ్మించి విలువైన పొలాలు తక్కువ దరకే అమ్ముతాము అని చెప్పి పలు దఫాలుగా ఫిర్యాదు దారుడిని ని మరియు అతని కుటుంబ సభ్యులను చంపుతాము అని బెదిరించి, బలవంతంగా ఫిర్యాది నుండి సుమారుగా రూ.3,80,00,000/- (మూడు కోట్ల ఎనబై లక్షల రూపాయలు) అక్రమ వసూళ్లు చేసుకుని, అందులో నుండి రూ.41,26,000/- ( నలబై ఒక్క లక్షల ఇరవై ఆరు వేల రూపాయలు) విలువ కలిగిన రెండు కార్లు, ఒక మోటార్ సైకల్ మరియు బంగారు ఆభరణాలు వస్తువులను కొని, మిగిలిన డబ్బులు రూ.33,874,000/- (మూడు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రూపాయలు) లను ముగ్గురు కలిసి వాటాలుగా పంచుకొని వారి వ్యక్తిగత జల్సాలకు వాడుకున్నారు. పై తెలిపిన ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడము అయినది. కావున ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు రెండవ పట్టణ పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.

## మహా "నందీ" శ్వరుడికి మహా ప్రదోషకాల అభిషేకం

**- సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా పూజలు - నందీశ్వర అభిషేకంలో పాల్గొన్న భక్తులు**





**మహానంది, సెప్టెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలోని మహానందీశ్వర స్వామి గర్భాలయం ఎదురుగా కొలువైన శ్రీ నందీశ్వర స్వామికి భాద్రపద బహుళ త్రయోదశి, మహాప్రదోషం(నందిప్రదోషం) సందర్భంగా శుక్రవారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర్ అవధాని, ఆలయ ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, పండితులు, అర్చకులు ముందుగా పీఠార్చన, ద్రవ్య పూజలు చేశారు. నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, గంధం, చందనం, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం, సుగంధ ద్రవ్యాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన వేలాది మంది భక్తులు భక్తులు నందీశ్వర అభిషేకం తిలకించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఇన్చార్జ్ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, అర్చకులు రఘు శర్మ, జనార్దన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "ఛలో మచిలీపట్నం"లో వైసీపీ శ్రేణులు






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్19 (రిపబ్లిక్ న్యూస్)**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఛలో మచిలీపట్నం" కార్యక్రమంలో పాల్గొనడానికి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, అలాగే ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

## దేవాదాయ శాఖ ఈఈ రాంబాబుకు షోకాజ్ నోటీసు

**విధి నిర్వహణలో అలసత్వంపై కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆగ్రహం**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్19 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దసరా మహోత్సవ ఏర్పాట్లలో నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుపై కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేశఖండన ప్రాంతంలో తెల్లని వస్త్రంతో సీలింగ్, హోల్డింగ్ ఏరియా ఎత్తు పెంపు వంటి సూచనలు ఇచ్చినా అవి అమలులో లేకపోవడంతో శుక్రవారం క్షేత్రస్థాయి పర్యవేక్షణలో కలెక్టర్ గుర్తించారు. దీంతో రాంబాబుకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, రెండు రోజుల్లోపు లిఖితపూర్వక వివరణ సమర్పించాలని ఆదేశించారు. లేకపోతే అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా తదుపరి చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## ఎం.కె.టి.రెస్టారెంట్ అండ్ బార్ ప్రారంభం




**గుత్తి సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి అనంతపురం రోడ్డులో నూ తనంగా నిర్మితమైన ఎం.కె.టి.రె స్టారెంట్ అండ్ బార్ ను శుక్రవా రం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ఘనంగా ప్రారంభిం చారు. ఈ ప్రారంభోత్సవాన్ని కప్పు ల బండ మధుసూదన్ రెడ్డి,వలి ఆధ్వర్యంలో కోన మురళీధర్ రె డ్డి,తిరుమలేష్ రెడ్డి,శ్రీకాంత్ చౌద రి,రవితేజ నారాయణస్వామి తో కలిసి ప్రారంభించారు గురువారం రాత్రి అన్ని అనుమతులు అధికా రుల ద్వారా మంజూరైన వెంటనే శుక్రవారం ఈ నూతన బార్ ప్రా రంభోత్సవం జరిగింది. ఈ కార్యక్ర మానికి బాలాజీ ఫర్టిలైజర్స్ నాగే శ్వర్ రెడ్డి,శ్రీనివాస యాదవ్,బేడ ల వెంకట రాముడు,రవితేజ గో పాలకృష్ణగంగరాజు,జిరాక్స్ సు బ్బారెడ్డి,మధుసూదన్ రెడ్డి,వెం కట రమణ,వరదరాజులు,రంగ స్వామి,రాముడు,రాంప్రసాద్,శ్రీ నివాసులు యాదవ్,విజయ భా స్కర్ లతోపాటు సన్నిహితులు, స్నేహితులు,బంధువులు,అభి మానులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు

## ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లోని శిరివెళ్ల , ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**ఫిర్యాదిదారులు వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసే వాతావరణం కల్పించాలి**

**శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు చిన్నపిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ - జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్**






**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని శిరివెళ్ల, ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ కు వచ్చిన బాధితులతో మాట్లాడి పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదుదారులు నిర్భయంగా వారి సమస్యలను తెలియజేసే వాతావరణం కల్పించాలి. వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఓపికతో వారి సమస్యలు విని చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా విచారించి పరిష్కరించాలని, పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు చిన్నపిల్లల భద్రతపై ప్రత్యేక ప్రణాళికతో ఎలాంటి పక్షపాతం లేకుండా నేర నియంత్రణ నిక్కచ్చిగా అమలుచేయడం జరుగుతుందన్నారు. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో నేషనల్ హైవేస్ రోడ్స్ ఉన్న కారణంగా ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణ కొరకు పోలీస్ అధికారులు పలు స్కూళ్లు కాలేజీలు ముఖ్యమైన ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి నియంత్రణకు ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరసు సందర్శిస్తూ సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాటు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పి ప్రమోద్ పాల్గొన్నారు.

## "దేశంలోనే అందమైన నగరంగా అమరావతి-ఎంపీ శివనాథ్"

**దేశంలోనే అమరావతి నగరం అత్యంత అందమైన నగరంగా మారనుంది : ఎంపీ కేశినేని శివనాథ్**

**దేశ జీడీపీలో కీలకపాత్ర పోషిస్తున్న రియల్ ఎస్టేట్ రంగం**

**అమరావతి ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్19 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి రాజధాని దేశంలోనే అత్యంత అందమైన నగరంగా రూపుదిద్దుకోనుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.
నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్ లో నారెడ్కో ఆధ్వర్యంలో అమరావతి ప్రాపర్టీ షోను శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రాపర్టీ షోలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి కొన్ని స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ కేశినేని శివనాథ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, నారెడ్కో ఆధ్వర్యంలో అమరావతి ప్రాపర్టీ షో నిర్వహించడం సంతోష కరమని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలనుకునే వారికి ఇది అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్తులో భారతదేశంలోనే అత్యంత అందమైన నగరంగా మారబోతోందని, ఇక్కడ పెట్టుబడులు పెట్టడం పెట్టుబడిదారులకు మంచి భవిష్యత్తు కల్పిస్తుందని విశ్వాసం




వ్యక్తం చేశారు.
రియల్ ఎస్టేట్ రంగానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, నాలా చట్టంలో ఇప్పటికే బిల్డర్లకు సౌలభ్యం కల్పించేలా మార్పులు చేశామని గుర్తుచేశారు. ఈ రంగం వేలాదిమందికి ఉపాధి కల్పించడమే కాకుండా దేశ జీడీపీలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ రంగానికి సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. అమరావతి ప్రాపర్టీ షోలో నగర భవిష్యత్ రూపు రేఖలు ప్రతిబింబించబడ్డాయని, సొంతింటి కలను



నెరవేర్చుకోవా లనుకునే వారికి ఇది గొప్ప అవకాశమని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. నగర వాసులు తప్పకుండా ఈ ప్రాపర్టీ షోను సందర్శించిసద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో ఏపీ ప్రెసిడెంట్ గద్దె చక్రధర్, నారెడ్కో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పరుచూరి కిరణ్, నారెడ్కో ఏపీ సెక్రటరీ మామిడి సీతారామయ్య, నారెడ్కో సెంట్రల్ జోన్ ప్రెసిడెంట్ సందీప్ మండవ, సెక్రటరీ ఎస్.వి. రమణ, కోశాధికారి పి.వి.కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.వంశీ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జి.హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులలో 5 మందికి 9 సంవత్సరాల 2 నెలల జైలు శిక్ష.

**తీర్పు వెలువరించిన. కర్నూలు ఎస్సీ ఎస్టీ విభాగం కోర్టు జడ్జీ వాసు**

**శిక్ష పడటంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులను, కోర్టు కానిస్టేబుల్ సిబ్బందిని అభినందించిన. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 19)**
నమోదైన 2 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో 5 మందికి 9 సంవత్సరాల 2 నెలల పాటు జైలు శిక్ష విధిస్తూ కర్నూలు ఎస్సీ ఎస్టీ విభాగం కోర్టు జడ్జి వాసు తీర్పు వెలువరించారు. కర్నూలు జిల్లా, కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ కి చెందిన ఈ క్రింది 5 మంది కి జైలుశిక్ష విధించారు. నేసే శ్రీనివాసులు (50), నేసే రాజు (24) నేసే సరోజ (45) భర్త శ్రీనివాసులు నాగజ్యోతి (26) నేసే వెంకటేశు అలియాస్ వెంకటేష్ వీరందరూ ఒక కుటుంబం వారు. వీరి ఇంటి పక్కన గోవిందమ్మ కుటుంబం ఉంటుంది. గోవిందమ్మ ఇంటి నుండి వచ్చే మురికి నీళ్ళు వీళ్ళ ఇంటి స్థలంలోకి వస్తున్నాయని 2018 మే 17 తేదిన నేసే శ్రీనివాసులు కుటుంబ సభ్యులు గోవిందమ్మతో గొడవలు పడి కులం పేరుతో దూషించారుమరొకసారి 2018 జూన్ 3 వ తేది న గోవిందమ్మ ఇంటి నుండి నేసే శ్రీనివాసులు వారి ఇంటి స్థలంలో కి మరల మురికి నీళ్ళు వస్తున్నాయని గోవిందమ్మను పై దాడి చేసి గాయపరిచారు. ఈ విషయం పై కర్నూలు నాల్గవ పట్టణం పోలీసుస్టేషన్ లో 2 కేసు లు నమోదు అయినవి. అప్పటి ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీ లు మురళీధర్ రెడ్డి, వినోద్ కుమార్ లు సమగ్రంగా దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును విచారించిన పిదప నేరం ఋజువు కావడం తో ఎస్సీ ఎస్టీ విభాగం కోర్టు జడ్జి వాసు 5 మంది నిందితులకి మొత్తం 9 ఏళ్ళ 2 నెలల పాటు జైలు శిక్ష విధించారు. నేసే శ్రీనివాసులు కు రూ. 25 వేలు జరిమానా , మిగతా నలుగురికి నేసే రాజు, నేసే సరోజ, నాగజ్యోతి , నేసే వెంకటేశు లు ఒక్కొక్కరికి రూ. 20 వేల జరిమానా విధించారు. కేసు నమోదు చేసి, పక్కాగా దరాప్తు చేసిన డీఎస్పీలను , పోలీసు అధికారులను, సాక్షులను కోర్టు యందు హాజరు పరిచిన కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఇటిక్యాల మోడల్ స్కూల్లో తన తల్లి పేరుపై ఒక మొక్కను నాటారు విద్యార్థులు

### ప్రధానోపాధ్యాయులు కే సంతోష్ కుమార్



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తెలంగాణ మోడల్ స్కూల్ ఇటిక్యాల లో"మా కే నామ్ ఏక్ పేడు" కార్యక్రమంలో భాగంగా తల్లి పేరు మీద ఒక మొక్క నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కే. సంతోష్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, ఉపాధ్యాయులు రమేష్ కిశోర్ విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

## రాయికల్ ఇందిరానగర్ స్నేహం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పిల్లలకు పుస్తకాలు పలకలు పంపిణి



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణ ఇందిరానగర్ లో క్రాంతి కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి స్నేహితుల సహకారంతో స్నేహం చారిటబుల్ ట్రస్ట్ రాయికల్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో గల సుమారు 40 మంది విద్యార్థులకు బుక్స్ పలుకలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు సందెల విక్రమ్, ట్రస్ట్ సభ్యులు అన్వేష్, విజయ్ నరేందర్ ,రిషి, విద్యార్తులు మరియు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన 'గౌతమ్' హై స్కూల్ విద్యార్థులు




**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని స్థానిక గౌతమ్ ఉన్నత పాఠశాల (ఇ.మీ) విద్యార్థులు కోరుట్ల మండల లెవల్ యస్.జి.ఎఫ్ స్పోర్ట్స్ అండ్ అథ్లెటిక్స్ పోటిల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఎం.ఏ.గఫార్ అభినందించారు. ఇందులో 200 మీటర్ల రన్నింగ్ అండర్-14 లో తనాజ్ అక్రమ్ మొదటి స్థానంలో, 200 మీటర్ల రన్నింగ్ అండర్-17 లో జి.వైశాలి మొదటి స్థానం, 100 మీటర్ల రన్నింగ్ అండర్-17 లో కూడా జి. వైశాలి ద్వితీయ స్థానంలో ఎంపికయ్యారు. విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక అయ్యే విధంగా కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు వేణుగోపాల్, విజయ్ నాయక్ లను విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఎంఏ గఫార్ అభినందించారు.

## జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్ కు ఎంపికైన 'కేరళ హైస్కూల్' విద్యార్థులు




**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)** ఇటీవల కోరుట్ల మండల స్థాయిలో నిర్వహించిన ఎస్జి ఎఫ్ అండర్-17 ఖోఖో టోర్నమెంట్ లో స్థానిక కోరుట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్ (ఇ/మి) కు చెందిన 10,వ తరగతి విద్యార్థులు జె.రేవంత్, మహ్మద్ అర్సలాన్ లు డిస్ట్రిక్ లెవెల్ ఖో-ఖో టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ, ప్రిన్సిపాల్ శ్రీమతి సెలెన్ బారీ, ఛైర్మన్ ఎంఏ హాదిలు అభినందించారు.

## టిడిపి కార్యకర్త గుండెపోటుతో మృతి



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
ముగతి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త చింతకాయల గోవిందు గుండెపోటుతో శుక్రవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. మండల పరిధిలోని ముగతి గ్రామంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న టీడీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్, టిడిపి గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు, మృతిదేహానికి నివాళులు అర్పించి కుటుంబం సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు.మృతిడికి భార్య ఇద్దరు కొడుకులు,ఒక కూతురు ఉన్నారు.

## ప్రజా సమస్యల గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**మెదక్ సెప్టెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం అభివృద్ధి పనులు పారిశుద్ధ్యం, బతుకమ్మ పండుగ నేపథ్యంలో ఏర్పాట్లు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వంటి వాటిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సునీత రెడ్డి సమీక్ష జరిపారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో నిధులు లేకున్నా తమ సొంత డబ్బులు వెచ్చించి పారిశుద్ధ్యం, నిర్వహణ, మంచినీటి సరఫరా తడి పొడి చెత్త సేకరణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యేకు వివరించారు. అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ఇల్లు వివరాలను వివరించారు. పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని నూతన బిల్డింగ్ లకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. రామంతాపూర్ తండాలో రెండు వాటర్ ట్యాంకులకు మంజీరా నీటి సరఫరా రావడం లేదని, గ్రామపంచాయతీ, అంగన్వాడి కేంద్రం భవనాలకు నిధులు మంజూరైన పనులు ప్రారంభించకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులపై పని భారం ఎక్కువ అయిందని, గుర్తింపు ఉండడం లేదని పంచాయతీ కార్యదర్శులు వాపోయారు. నిధులు లేక తమ సొంత డబ్బులు వెచ్చించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పక్క రాష్ట్రాల్లో పంచాయతీ కార్యదర్శులకు మంచి గుర్తింపు ఉందని కానీ తెలంగాణలో మాత్రం కిందిస్థాయి వర్కర్లుగా చూస్తున్నారని ఈ పద్ధతిని మార్చేలా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లాలని కోరారు.సమీక్ష నిర్వహించిన అనంతరం పలు గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను పలువురు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విగ్నేశ్వర్ తహసిల్దార్ జ్ఞాన జ్యోతి డి ఎల్ పి ఓ యాదయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థి సుశాంత్ కు మెరుగైన వైద్యం అందించండి

### -ఎమ్మెల్లే మనోహర్ రెడ్డి






**బషీరాబాద్ సెప్టెంబర్ 19( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ పాఠశాల లో క్రీడా పోటీలు ఆడటానికి వచ్చిన విద్యార్థి సుశాంత్ పైన అనుకోకుండా చెట్టు కొమ్మ విరిగి పడి తలకు గాయం అయిన విషయం తెలుసుకున్న తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం చేయాలనీ ఆసుపత్రి వైద్యలకు సూచించారు. చికిత్స ఖర్చుల నిమిత్తం రూ 20 వేల ఆర్థిక సహాయం అందచేశారు.

## అత్యుత్సాహం ప్రదర్శించిన విద్యుత్ అధికారులు

- వినియోగదారుల ఆగ్రహం
- పాత బకాయిలు లేని వారికీ కనెక్షన్లు కట్
- బిల్లులు ఆలస్యంగా రావడం వల్ల అధిక చార్జీలు
- రెగ్యులర్ చెల్లింపుదారులకే ఇబ్బంది




**రాయికల్ పట్టణం,సెప్టెంబర్ 19, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో విద్యుత్ బకాయిల వసూలు కోసం పై అధికారుల ఆదేశాల మేరకు గురువారం విద్యుత్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.గత కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించని వారి నుండి బకాయిలను వసూలు చేయాలని, చెల్లించనట్లయితే కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు.కానీ సెప్టెంబర్ నెల బిల్లులకు 23-09-2025 వరకు గడువు ఉండగా, కొందరి ఇళ్లలో కనెక్షన్లు కట్ చేయడం స్థానికుల ఆగ్రహానికి దారితీసింది. "పాత బకాయిలు లేవని చెప్పినా వినకపోవడం, నెలసరి బిల్లులు ఆలస్యంగా రావడం వల్ల అధిక బిల్లులు రావడం, రెగ్యులర్ చెల్లింపుదారులకే ఇబ్బంది కలగడం జరుగుతోంది" అని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు.బిల్లుల వసూళ్లలో చూపిన ఉత్సాహం, బిల్లులు సకాలంలో జారీ చేయడంలోనూ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**ఆదిలాబాద్ బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సాయి లింగి గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ ద్యావరి పోచన్న వారి మాతృ మూర్తి జానబాయి అనారోగ్య కారణాల వలన కొద్ది రోజుల క్రితం మృతి చెందారు అ విషయం తెలుసుకున్న బోథ్ మాజీ ఏమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు వారి స్వగృహనికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు విరితో ఆశన్న యాదవ్ రాజు తోట ప్రమోద్ జోగు మోహన్ బండారి మోహన్, ధర్ల రాములు, బెందరి దేవరావు చౌదరి, మహాదేవ్, శేవా పోచన్న శాట్ల వెంకన్న చౌదరి మారుతి మంచాల సుదర్శన్ రాగి బుమన్న తదితరులు పాల్గొన్నారు

## 26న మండల సర్వసభ్య సమావేశం

**మహానంది, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది మండల కేంద్రమైన ఎం. తిమ్మాపురం గ్రామం లోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ దౌలా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన జరిగే సమావేశానికి అధికారులు అందరూ వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి సమావేశం ఉంటుందని చెప్పారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలన్నారు.

## కుప్పం ద్రావిడ యునివర్సి టీ లో మంజూరు చేసిన సర్టిఫికెట్ నకిలీ డాక్యుమెంట్ అంటున్న అధికారులు

### నిరాశ మిగిలిన నలుగురు కుప్పం విద్యార్థులు










**గుడిపల్లి,రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 19 :** మేము ద్రావిడ యూనివర్సిటీలో చదువుకున్న కుప్పం విద్యార్థులం ఇటీవలే ప్రకటించిన స్పోర్ట్స్ డి ఎస్ సి లో కుప్పం ద్రావిడ యూనివర్సిటీ వాళ్లను కన్సిడర్ చేయలేదు దానివల్ల ఐదు మందికి అర్హత ఉండి కూడా జాబ్ రాలేదు ఈ విషయాన్ని సిఎం గారి దృష్టికి డిప్యూటీ సీఎం గారి దృష్టికి మరియు విషయం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడుగారి దృష్టికి తీసుకుని వెళ్లి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాము పూర్తి వివరాలు సీఎం గారికి రాసిన ఈ రిక్వెస్ట్ లెటర్లో ఉంది మీరే మాకు న్యాయం చేయాలి నిన్న విజయవాడ వెళ్లి షాప్ ఆఫీస్ వాళ్ళని అడిగితే కుప్పం డివిజన్ యూనివర్సిటీ మీ మేము కన్సిడర్ చేయలేదు యూనివర్సిటీ కాలేజే ఫేక్ అన్నారు దయచేసి మాకు న్యాయం చేయండి సార్ సీఎం సొంత నియోజకవర్గంలో ఉన్న ద్రవిడియన్ యూనివర్సిటీ ని ఎందుకు కన్సిడర్ చేయలేదు మా ఈ సమస్యకు పరిష్కారం దొరకాలని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి మాకు న్యాయం చేస్తారని కోరుకుంటున్నాము

## మన ఇంటి పరిసరాల శుభ్రతపై అందరూ బాధ్యతగా ఉండాలి

### విలేఖరి ఇంటికి వెళ్లేదారిలో ప్రక్కింటి వారు మురికి నీరు వదిలేస్తున్నారు






**చౌడేపల్లి ప్రతినిధి(రిపబ్లిక్ న్యూస్ )సెప్టెంబర్ 19:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ మరియు చౌడేపల్లి మండల ప్రతినిధి గాండ్ల పల్లె స్థిర నివాసి మేము మా ఇంటికి వెళ్లే దారిలో మా ప్రక్కన ఇంటివారు బట్టలు ఉతికి దారిలోనే నీరు వదిలేస్తున్నారు మరుగుదొడ్డి నీటితోపాటు వ్యర్థ పదార్థాలను కూడాదారిలోకి వదిలేస్తున్నారు అతని కాంపౌండ్ లోపల నీటి కొళాయి అమర్చుకున్నాడు నీళ్లు అక్కడే పట్టుకోకుండా నీటి కొళాయికి పైపువేసి అతని సరిహద్దు దాటి దారికి అడ్డంగా నీళ్లు పడుతున్నారు దారిలోనే బట్టలు ఉతికి నీరు వదిలేస్తున్నారు దారిలోనే వంట పాత్రలు కడిగి నీరు వదిలేస్తున్నారు మరుగుదొడ్డి నీటితోపాటు వ్యర్థ పదార్థాలను కూడాదారిలోనే వదిలేస్తున్నారు కాలనీవాసులు మరియు మేము ఇంట్లోకి వెళ్లాలంటే ఈ మురికి నీరు దుర్వాసన వస్తుందని పలుమార్లు వారికి చెప్పిన వినడం లేదు మరుగుదొడ్డికి సంబంధించిన వ్యర్థపదార్థాలు దారిలోకి రావడం వలన అంటు వ్యాధులు వస్తున్నాయి కావున పంచాయతీ అధికారులు మరియు మండల స్థాయి అధికారులు స్పందించి అతని ఇంటి లోపల నుంచి వచ్చే మురికి నీటిని బయట దారిలోకి వదలకుండా ఇతరులకు అసౌకర్యం కలిగించకుండా అతని కాంపౌండ్ లోపలనే గొయ్యి తీసుకుని ఈ మురికి నీటిని బట్టలు ఉతికే నీటిని ఆ గొయ్యి లోపలికి వదులుకోవాలని అధికారులు చెప్పవలసిందిగా కోరుతున్నాము అతని సరిహద్దులు ప్రకారం నాటు కంపలతో కల్ల నాటు కున్నా డు ఆ కల్ల దారిలోకి అడ్డంగా వాలిపోయింది ఆ దారిలో కాలనీ వాసులు రాకపోకలు జరుపుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది కావున పంచాయతీ అధికారులు మండల స్థాయి అధికారులు స్పందించి దారికి అడ్డంగా ఉన్నటువంటి కంపలను ప్రక్కకు తొలగించి మాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు

## పుదిపట్లలోపోషణ మాసోత్సవాలపై అవగాహన



**చౌడేపల్లి సెప్టెంబర్ 19 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని పంచాయతీ కేంద్రమైన పులిపట్ల అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ మాస ఉత్సవాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారుఈ మాసోత్సవాల సందర్భంగా పుదిపట్ల అంగన్వాడి సెంటర్ నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ సులోచన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల లో అనీమియా, లోప పోషణ నివారించవచ్చు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎర్ర రక్త కణాలు ఎక్కువగా ఉంటాయన్నారు అందువలన తల్లి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందన్నారు చిన్న పిల్లలలో లోప పోషణ నివారించవచ్చు అని తెలిపారు. అనంతరం పోషక విలువలను గురించి వివరించారు
ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ రాధ, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు బాలింతలు 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి సెప్టెంబర్ 19 రిపబ్లిక్ న్యూస్**
శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు .ఉదయాన్నే అమ్మవారికి ఆలయ అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ చేశారు అనంతరం దంపతుల సమక్షంలో అమ్మవారికి రాహుకాల సమయంలో అభిషేకం చేశారు రాహుకాల సమయం నందు దంపతులచే అభిషేకాలు చేస్తే లోకం సుభిక్షంగా ఉంటుందని భక్తుల నమ్మకం దీంతో అభిషేకానికి విశేష స్పందన లభించింది. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు సేవలు అందించారు.

## కాలువ ఏర్పాటుకు ఆక్రమణల తొలగింపు




**చౌడేపల్లి సెప్టెంబర్ 19 రిపబ్లిక్ న్యూస్**
మేజర్ పంచాయతీ అయిన చౌడేపల్లి బస్టాండ్ నందు గల కాలువను ఏర్పాటు చేయడానికి ఆక్రములను తొలగించారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వద్ద వరకు కాలువను ఏర్పాటు చేసేందుకు అధికారులు ఆదేశించారు. ఈ మేరకు వాటిపై ఉన్న దురాక్రమణాలను తొలగించారు దీంతో పట్టణంలోని ప్రజలు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



# స్వీయ రక్షణకు తైక్వాండో తొలి మెట్టు

## జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ ఆర్.రాజు




**తాండూరు, సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
స్వీయ రక్షణకు తైక్వాండో మొదటి మార్గమని వికారాబాద్ జిల్లా జ తైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ ఆర్. రాజు అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణం లోని సెయింట్ మార్క్స్ జూబ్లీ పాఠశాలలో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఫిట్నెస్, టెక్నికల్ విభాగాల్లో కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ ఆర్. రాజు మాట్లాడుతూ.... థైక్యాండో ద్వారా విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని పెంచుతుందన్నారు. విద్యార్థులు తమను తాము కాపాడుకునేందుకు , ఆత్మ రక్షణగా తైక్వాండో ఉపయోగపడుతుందన్నారు. ఏకాగ్రత, క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం, అనారోగ్య వారిని పడకుండా విద్యార్థులను కాపాడుతుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ముఖ్యంగా ఆడపిల్లలు టైక్వాండోను తప్పక నేర్చుకున్నారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధను జోసెఫ్, పాఠశాల డీన్ ఆఫ్ అకాడమీ సతీష్, తైక్వాండో కోచ్ పురుషోత్తం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యాలాల పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో ఓటింగ్ పై విద్యార్థులకు అవగాహన.






**యాలాల సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**ఎన్నికల పట్ల విద్యార్థులకు చిన్ననాటి నుండే అవగాహన ఉండి నాయకత్వ లక్షణాలను అవలంబించుకోవాలిని యాలాల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సిద్రామేశ్వర్ సూచించారు. శుక్రవారం యాలాల మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోడల్ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఈ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని విద్యార్థులు గోప్యత ఓటును వేశారు. ఇందుకోసం నాయకుల పద్ధతిలో విద్యార్థులు ఓటును అభ్యర్థించే విధానం అలాగే ఓటుకు ఉపయోగించే సిరా ఓటు వేసే విధానం అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిద్రామేశ్వర్ మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకమైనదని ఆ ప్రక్రియ విధి విధానాలను చిన్ననాటి నుంచే విద్యార్థులకుతెలియజేయాలని ఉద్దేశంతో ఎన్నికల ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని సమాజాన్ని మంచి చేయాలని సంకల్పం వారిలో కలగాలని ప్రత్యక్షంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు. ఇందులో ఎన్నికల అధికారి గా వెంకటేష్ ప్రసాద్ ఉపాధ్యాయలు వ్యవహరించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నందిని విద్యార్థులు తదితరులు ఉన్నారు

## యాలాల మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా రాజరత్నం



**యాలాల సెప్టెంబర్ 19 (రిపబ్లిక్ న్యూస్)**
యాలాల మండల విశ్రాంత ఉద్యోగుల 2025-2028 కి నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శు క్రవారం మండల కేంద్రంలో ఈ ఎన్నికలను నిర్వహించారు ఎన్నికల అధికారిగా సత్య శివప్ప మరియు అతని బృందం ఎన్నికలు సజావుగాఏకగ్రీవంగా ఎంపిక చేశారు .నూతన కార్యవర్గంకు అధ్యక్షులుగా రాజరత్నం ఎంపిక కాగా సెక్రటరీ గా నర్సిరెడ్డి ఎంపికయ్యారు. అనంతరం అధ్యక్షులు మరియు సభ్యులు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కి కృషి చేస్తామని అన్నారు

## బ్రూక్లిన్ గ్లామర్ స్కూల్లో విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్ మోహన్









**మెట్ పల్లి, సెప్టెంబర్ 19, రిపబ్లిక్ న్యూస్.**
ఈ రోజు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ ఆదేశాలతో స్వచ్చోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమంలో భాగంగా మెట్పల్లిలోని బ్రూక్లిన్ గ్రామర్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులు ఎస్ హెచ్ ఎస్ ఆకృతిలో ప్రదర్శన నిర్వహించారు అనంతరం స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించినారు కమిషనర్ గారు మాట్లాడుతూ సంవత్సరంలో 100 గంటలు లేదా వారంలో రెండు గంటలు పని చేస్తానని మా వీధులు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని పక్క వారికి కూడా తెలియజేస్తానని నా దేశ పరిశుభ్రత మా వంతు సహాయంగా దేశంలో ముందుకు తీసుకెళ్తూ సహాయపడతారని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని చెత్తను మురికి కాలువల్లో గాని రోడ్లపై గాని వెయ్యమని చుట్టుపక్కల వారికి కూడా తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని పరిసరాల ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలుపబ్లిక్ టాయిలెట్లను వినియోగించుకోవాలని బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదని ప్రజలు సహకరించాలని కమిషనర్ తెలిపినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ స్కూల్ యజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లకీలో విహరించిన మహానందీశుని దంపతులు





**మహానంది, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
మహానందీశ్వర దంపతులకు శుక్రవారం రాత్రి పల్లకి సేవ వైభవంగా జరిగింది. ఆలయ వేద పండితులు, అర్చకులు స్థానిక అలంకార మండపంలో మహానందీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను అలంకరించారు. గణపతి పూజ, అలంకార హారతులు ఇచ్చి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువుంచారు. గోమాతలను ప్రత్యేకంగా పట్టు వస్త్రాలతో అలంకరించి పల్లకి సేవ ముందు నడిపించారు. ఆలయ ప్రాకారాల్లో మహానందీశ్వర స్వామివార్ల దంపతులకు జరిగిన పల్లకీ ఉత్సవం కన్నుల పండువగా సాగింది. ధ్వజస్తంభం వద్ద హారతులు ఇచ్చి పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తులను తిరిగి కళ్యాణ మండపం వద్దకు చేర్చారు.

# మోర్గి మోడల్ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం మోర్గి మోడల్ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను చూసినారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మోడల్ హాస్టల్ విద్యార్థుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఈ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల నుండి మాడల్ హాస్టల్లో సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇటీవల కాలంలో ఫుడ్ పాయిజన్ కాగా ఇప్పుడు వారికి వాటర్ మరియు డ్రింకింగ్ వాటర్ సమస్య ఉందని తెలుసుకొని వారితో మాట్లాడారు.
అనంతరం హాస్టల్ వార్డెన్ గారు మాజీ ఎమ్మెల్యే గారితో మాట్లాడుతూ..
హాస్టల్లో నీటి సమస్య ఉంది అని అధికారులకు చెప్పిన వారు పట్టించుకోవడంలేదని మేము గ్రామపంచాయతీ నుండి ట్యాంకర్ పెట్టుకుంటే ఈ ప్రభుత్వం ట్యాంకర్ కు డబ్బులు వసూలు చేస్తుంది అని మాజీ ఎమ్మెల్యే గారికి వివరించారు..
మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..
గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ మోడల్ స్కూల్ శాంక్షన్ చేయించాలని దాంతో పాటు హాస్టల్ కూడా శాంక్షన్ చేయించాలని ఈరోజు ఈ హాస్టల్లో మౌలిక సదుపాయాలు లేక పోవడానికి కారణం ఎంపీ మరియు ఎమ్మెల్యే ప్రభుత్వమే కారణమని తెలిపారు.వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను మరియు వాటర్ సమస్యను పరిష్కారం చేయాలని లేని పక్షంలో విద్యార్థుల కొరకు మేము పోరాటం చేస్తామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గారితో పాటు కల్హేర్ జడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ ఎంపీటీసీ నందు పటేల్, నాయకులు భీమన్న, సూర్య ప్రకాష్ రెడ్డి, పున్లిక్,శాంతప్ప తదితరులు ఉన్నారు.

# పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్న కూటమి ప్రభుత్వం..!

**వైద్య కళాశాలలపై వ్యాపారం చేయాలని చూస్తారా..!**

**నాలుగు దఫాలుగా సీఎంగా పని చేసిన చంద్రబాబూ సిగ్గుగా లేదా..!**

**అమరావతిని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు దోచుకోవాలని పన్నాగం పన్నారు..!**

**పేదవాడు ఉచిత వైద్యం పొందే హక్కును కోల్పోకూడదు.**

**యువత, విద్యార్థులు తిరుగుబాటు చేయాలి.**

**ప్రభుత్వ తీరుపై తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం..!**








**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతోందని రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాన్ని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉషశ్రీచరణ్, మాజి ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తదితరులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్‌కు ధారదత్తం చేయాలని చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఒక పర్యాయములో 17 ప్రభుత్వ కళాశాలలు సాధించుకున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. స్వాంతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కూడా ఏ ముఖ్యమంత్రి ఒకేమారు 17 వైద్య కళాశాలలు తెచ్చిన పరిస్థితి లేదు అయితే ఈ ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. వచ్చిన కళాశాలలను నిలబెట్టుకుని పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిన చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తూ వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నారన్నారు. గతంలో విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసిన విధానంలోనే ఇప్పుడు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ కళాశాలలుగా మార్చుతున్నారు. వైద్య కళాశాలలను తెగనమ్మి 70 వేల కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. తమిళనాడులో 38 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, కర్నాటకలో 21, ఉత్తరప్రదేశ్‌లో 40, ఈశాన్య రాష్ట్రం అస్సాంలో 12 ప్రభుత్వ మెడికల్ కళాశాలలున్నాయి. నాలుగు దఫాలుగా సీఎంగా పని చేసిన చంద్రబాబూ సిగ్గుగా లేదా?. మీ హయాంలో రాష్ట్రానికి ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాలైనా తెచ్చావా?. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, అంతకముందు ఉన్న ముఖ్యమంత్రులు 11 ప్రభుత్వ వైద్య కళాశాలలు తెచ్చారు. మా జగనన్న రాష్ట్ర అవసరాల గుర్తించి పేదలకు ఉచితంగా వైద్యం అందించాలి, పేద విద్యార్థులు ఉచితంగా వైద్య కోర్సులు చేయాలని, బిసి,ఎస్సి,ఎస్టి,మైనార్టి వైద్యులందరూ సేవాభావంతో వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు తీసుకొచ్చారు. అలాంటి వైద్య కళాశాలలపై వ్యాపారం చేయాలని చూస్తారా?, పక్కరాష్ట్రాలతో పోల్చుకోండి. ప్రైవేట్ కళాశాలలను ప్రభుత్వాలు తీసుకున్న సందర్భాలున్నాయి. ఉత్తరాఖాండ్ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేట్‌పరం చేస్తే అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు..మన రాష్ట్రంలో అలాంటి నిర్ణయంతోనే గతంలో ఒక ముఖ్యమంత్రి దిగిపోయారు. నీకూ అదే పరిస్థితి వస్తుంది. ఉచితాలు ఇవ్వడం నాకు ఇష్టం లేదని చంద్రబాబు చెబుతున్నారు. కేవలం అమరావతిని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు దోచుకోవాలని పన్నాగం పన్నారు. 5 వేల కోట్లు ఖర్చు చేస్తే అన్ని మెడికల్ కళాశాలలు తయారవుతాయి. అది ఇవ్వడానికి చంద్రబాబుకు మనసు రావడం లేదు. అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. యువత, విద్యార్థులు తిరుగుబాటు చేయాలి. పేదవాడు ఉచిత వైద్యం పొందే హక్కును కోల్పోకూడదు. కాబట్టే తిరుగుబాటు చేయాలి.

## రాహుల్ ప్రియాంక గాంధీ సేన జిల్లా అధ్యక్షునిగా సభావత్ అనిల్ నాయక్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19రిపబ్లిక్ న్యూస్**



కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎల్లారెడ్డి మండలానికి చెందిన సభవత్ అనిల్ ను నియమిస్తూ...శుక్రవారం ఉత్తర్వులు జారీచేసిట్లు రాహుల్ ప్రియాంక గాంధీ సేన (కాంగ్రెస్) జాతీయ ఉపాధ్యక్షుడు, దక్షిణ భారత ఇంచార్జ్ లయన్ డాక్టర్ అన్నం వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పట్ల, ముఖ్యంగా రాహుల్, ప్రియాంక గాంధీ కోసం నీతి నిజాయితీగా పని చేస్తూ...రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేందుకు తన వంతు కృషి చేస్తాను అన్నారు...

## మోర్గీ ఆదర్శ బాలికల హాస్టల్ ను సందర్శించిన సబ్ కలెక్టర్, ఉమా హారతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, నాగలి గిద్ద మండలం మోర్గీ ఆదర్శ బాలికల హాస్టల్లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ ను సందర్శించారు. విద్యార్థులకు కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని, సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. హాస్టల్ లోని పరిస్థితులను గమనించి, మెరుగుపరచడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా రఘునందన్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీగా రఘునందన్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎస్పీ పరితోష్ పంకజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. 1995లో ఎస్ఐగా ఎంపికైన రఘునందన్ రావు, తెలంగాణ పోలీస్ అకాడమీలో డిఎస్పీగా విధులు నిర్వహించారు. ఇటీవల ఏఎస్పీగా పదోన్నతి పొంది సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చారు. నూతన అదనపు ఎస్పీని కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

# తప్పిన పెను ప్రమాదం



**మహానంది, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది సమీపంలోని అయ్యన్ననగర్ గ్రామం వద్ద ఉన్న తెలుగు గంగ కాలువ నుంచి ఎంసి ఫారం వెళ్లే మార్గంలో శుక్రవారం పెద్ద ప్రమాదం తప్పింది. బుక్కాపురం గ్రామానికి చెందిన కొందరు వ్యవసాయ కూలీలు ట్రాలీ ఆటోలో అరటి ఆకులను తీసుకెళ్తుండగా రహదారి సరిగా లేకపోవడంతో గుంతల వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి గాయాలు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## మెట్ పల్లి లోని పోలేరమ్మ ఆలయంలో చోరీ.



**మెట్ పల్లి,సెప్టెంబర్19, రిపబ్లిక్ న్యూస్.**
మెట్ పల్లి పట్టణ శివారులోని వట్టివాగు వద్ద గల పోలేరమ్మ ఆలయంలో చోరీ జరిగింది.దొంగలు ఆలయ ద్వారం తలుపులు పగలగొట్టి లోనికి చొరబడ్డారు.హుండీ,వెండి వస్తువులు ఎత్తుకెళ్ళినట్లు స్థానికులు తెలిపారు.పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేశారు.

## మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ ముందు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన.




**మెట్ పల్లి,సెప్టెంబర్19, రిపబ్లిక్ న్యూస్.**
గత ఎనిమిది నెలలుగా జీతాలు రాక పండగ పూట పస్తులుండే పరిస్థితి నెలకొందని మెట్ పల్లి ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.చాలీ చాలని అరకొర జీతాలతో ఆసుపత్రిలో పనిచేస్తే గత 8 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.పిల్లల స్కూలు పీజులకు,కరెంట్ బిల్లు,ఇంటి అద్దె కూడా చెల్లించలేని పరిస్థితి వచ్చిందని తెలిపారు.అధికారులను చాలా సార్లు కలిసినప్పటికీ కూడా తమకు న్యాయం జరగడం లేదని అన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేసి ఆనందంగా పండగ జరుపుకునేలా జీతాలు విడుదల చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే కు ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 19, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం,బ్రాహ్మణపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి మునేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోఘనంగా పుట్టినరోజు వేడుకలు చేయడం జరిగింది, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అభిమానులు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# దారికి అడ్డంగా ... పశువులు పాగా





## జీసస్ నగర్ లో ప్రధాన రహదారిపై

**అనంతపురం వ్యవసాయం,సెప్టెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో రోడ్లపై దారికి అడ్డంగా పశువులు పాగా వేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయాన్నే విద్యార్థులను వాహనాలలో తీసుకువెళ్లే సందర్భంలో పశువులు రోడ్లపైనే తిరుగుతుండటంతో పశు వులకు వాహనాలు తగిలి ప్రమాదంలో పడుతున్నాయి. ప్రయాణానికి అసౌకర్యం కలగడమే కాక వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. పశువుల యజమానులు వాటిని పట్టించుకోవడంలేదు. అందులో భాగంగానే జీసస్ నగర్ లో ప్రధాన రహదారిలో పశువులు తిష్ట వేస్తున్నాయి.దీంతో పాదచారులు వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. నగరంలో ఇలా రోడ్లపై పశువులు దాదాపు 20 కి పైగానే సంచరిస్తున్నాయి. అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు.ఎక్కడ చూసినా కూడా పశువులు రోడ్లపైనే ఉండడంనగరంలో ప్రయాణికులకు భయాందోళనకు గురిచేస్తున్నాయి.

### రహదారి మధ్యలో నిద్రిస్తున్న పశువులు

పట్టణంలోని పలు ప్రధాన రహదారుల్లో పశువులు ఇష్టారాజ్యంగా సంచరిస్తుండటంతో వాహనదారులు తరచూ అనేక రకాల ప్రమాదాలకు గురవుతున్నారు. ఆవుల యజమానులు పాలు సేకరించి, రోడ్లపైనే వాటిని వదిలేస్తున్నారు. దీంతో పశువులు ఆహారం కోసం రోడ్లపై హల్ చల్ చేస్తున్నాయి. రోడ్డుపై వ్యాపారం చేసుకోనే వారి తోపుడు బండ్ల పై ఉన్న ఆకుకూరలను, పండ్లు, గుమ్మడికాయలను పశు వులు వచ్చి మేస్తున్నాయి. దీంతో వ్యాపారులకు నష్టం



వాటిల్లుతోంది.

### వాహనదారులను బెంబేలెత్తిస్తున్నాయి

రహదారులపై సంచరిస్తున్న పశువుల యజమానులకు జరిమానాలు విధిస్తామని పలుమార్లు అధికారులు హెచ్చరించారు. అయితే అది పూర్తిస్థాయిలో ఆచరణలోకి రాకపోవడంతో పశువుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా రహదారులపై అడ్డంగా పడుకోవడం, పరుగులు తీయడం వంటి వాటి వల్ల వాహనదారులు బెంబేలెత్తి పోతున్నారు. పట్టణంలో అధికంగా జీసస్ నగర్,శారద నగర్, ఆర్ కే నగర్,ఇందిరా నగర్ పరిసరాల్లో పశువుల సంచారం అధికంగా ఉందని ప్రయాణికులు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పశువుల యజమానులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

### వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వర్షానికి తడిసిన రోడ్లపై నిర్ణీత వేగంతో మాత్రమే ప్రయాణించాలి. ఆకస్మాత్తుగా బ్రేకులు వేయదు. ఇలా చేస్తే చక్రాలు జారడం వల్ల అదుపు తప్పే ప్రమాదం ఉంది. రాత్రి ప్రయాణంలో డూమ్ లైట్ సరిగా ఉండేలా చూసుకోవాలి.

రాత్రి ప్రయాణంలో కారుకు వైపర్లు వేసుకుని వాహనం నడపాలి. వాహన బ్రేకులు కండిషన్లో ఉంచుకోవాలి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. పశువుల ప్రక్కన నుంచి వెళ్లేటప్పుడు వాహనాన్ని సునాయాసంగా గమనించి నడపాలి. లేదంటే అవి బెదిరిపోయి వాహనాలను ఢీకొట్టే ప్రమాదం ఉంటుంది.

### అధికారుల నిర్లక్ష్యం

నగరంలో ఎక్కడ చూసినా ప్రధాన రహదారులలో పశువులు సంచరిస్తున్న కూడా మునిసిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పశువుల యజమానులపై చర్యలు తీసుకోవడం లేదు.
పశువుల యజమానులను గుర్తించి , వారికి నోటీసులను జారీ చేయడం లేదు. తరువాత వారు వినిపించుకోకుంటే

పశువులను గోశాలకు తరలించారు. గోశాలకు తరలించకుండా "మామూళ్ల మత్తుకు అలవాటు పడ్డ అధికారులు వాటాలకోసం నీతులు చెబుతూ" ... కేవలం తూతూ మంత్రంగా విధులను నిర్వర్తిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. వేతనాలు వస్తే చాలని భావించి విధినిర్వహణలో అలసత్వం వహిస్తున్నారు. కేవలం ఆఫీసుల్లోనే అధికారులు విధులు నిర్వర్తిస్తారే తప్ప క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం కొరవడింది. పశువుల మందలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నా కూడా అధికారులలో చలనం లేదు. పశువులు రోడ్లపై మందల మందలు ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదం నెలకొంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువులు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టాలని వాహన చోదకులు ,స్థానికులు కోరుతున్నారు.

## శ్రీశైలం దసరా బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్కు ఆహ్వానం.

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా కు శ్రీశైలంలో నిర్వహించనున్న దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీశైల దేవస్థానం ఏఈఓ, ఆలయ అర్చకులు అందజేశారు. ఈ సందర్భంగాశ్రీశైలంలో దసరా మహోత్సవాలు సెప్టెంబర్ 22, 2025 నుండి అక్టోబర్ 2, 2025 వరకు జరుగుతాయని. ఈ ఉత్సవాల్లో స్వామి అమ్మవార్లకు వివిధ పూజలు, వాహన సేవలు నిర్వహిస్తున్నామని స్వామి అమ్మవారి పూజలో పాల్గొనాలని వారు జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందజేశారు.



## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వక కలిసిన ఎస్పీ

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ను జిల్లా నూతన పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ సునీల్ షెరాన్(ఐపీఎస్) మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## వెనకబడిన విద్యార్థులను మెరుగు పరచాలి
### - డిఈవో జనార్దన్ రెడ్డి

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 19 ,(రిపబ్లిక్ న్యూస్):-** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు .అందులోని రికార్డులను పరిశీలించారు. తర్వాత మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి వండిన వంటలను రుచి చూశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సరిపడ నాణ్యమైన, రుచికరమైన ఆహారం పెట్టాలన్నారు. ఈ క్రమంలో ఆయన పదో తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో సమీక్షించి వెనుకబడిన విద్యార్థులను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని బోధించాలన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫీ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్‌లో ఉన్న పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఉదయం పరిశీలించారు.జిల్లా నూతనంగా ఏర్పడిన నేపథ్యంలో కొంతమంది అధికారులకు ప్రత్యేక కార్యాలయ భవనాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించిన కలెక్టర్, మౌలిక వసతుల ఏర్పాటు నిమిత్తం సర్దుబాటు అవకాశాలను పరిశీలించారు.పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయ భవనంలో మొత్తం 12 గదులు ఉండటంతో, ఇతర శాఖలకు కేటాయించే అంశాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పట్టు పరిశ్రమ అధికారి నగేష్ భవన వివరాలను కలెక్టర్ గారికి సమగ్రంగా వివరించారు.

# మాతా-శిశు మరణాలను జీరో స్థాయికి తీసుకురండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 19,(ప్రజా రిపబ్లిక్):** జిల్లాలో మాతా-శిశు మరణాలను గణనీయంగా తగ్గించి జీరో స్థాయికి తీసుకురావాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మొదటి త్రైమాసికంలో జరిగిన మాతా-శిశు మరణాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ జిల్లాలో మాతా-శిశు మరణాలకు సంబంధించి ఏ ఒక్క మరణం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవానికి హామీ ఇవ్వడం, శిశువుల ఆరోగ్య రక్షణ కల్పించడం ఆరోగ్య, శిశు సంక్షేమ శాఖలు అత్యంత ప్రాధాన్యతగా భావించి వైద్య సేవలు అందించాలన్నారు.జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ మాసం వరకు ఒక మాతృ మరణం, మూడు శిశు మరణాలు జరగడం అత్యంత విచారకరమన్నారు. కేసు మానిటరింగ్ ప్రాపర్‌గా లేకపోవడం, కుటుంబ సభ్యులకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించకపోవడం



వలననే మరణాలు సంభవిస్తున్నాయన్నారు.ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో చూడాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి ఉద్యోగి తమ విధులను పర్ఫెక్ట్‌గా నిర్వహిస్తూ ద బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వాలన్న తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఒక మాతృ మరణం సంభవించి తల్లి లేని పిల్లను చేశామంటే అది ఎంత బాధాకరమో ఒక్కసారి ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చెంచు గూడెంలలో ఆరోగ్య కార్యకలాపాలలో ప్రగతి తీసుకురావాలని పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రతి అంశంలో ఐవిఆర్ఎస్, వాట్సాప్, క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తోందని వాటి ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తోందని ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఉద్యోగి తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాతృ, శిశు మరణాల వారీగా కలెక్టర్ సమీక్షిస్తూ గర్భధారణ ప్రారంభం నుండి డెలివరీ వరకు ప్రతీ దశలో అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్ల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గర్భిణీలకు రెగ్యులర్‌గా ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహార ప్యాకేజీలు తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రక్తహీనత సమస్యను నివారించడమే కాకుండా గర్భిణీల రక్తపోటు, బరువు, ఆరోగ్య స్థితిని నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. పీహెచ్సీలు, సిహెచ్సిలు, జిల్లా ఏరియా ఆసుపత్రుల మధ్య రిఫరల్ సిస్టమ్ సజావుగా పనిచేయాలన్నారు. జిల్లాలో మాతా-శిశు మరణాల నియంత్రణకు అధికారులందరూ పూర్తి స్థాయి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే త్రైమాసికంలోఏ ఒక్క మరణం లేకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో డిఎంహెచ్వో డా. వెంకటరమణ, స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, డిసిహెచ్ఎస్ ఓ. లలిత, డిఐఓ సుదర్శన్ రావు, సంబంధిత మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన వ్యక్తిని తక్షణం వైద్యశాలకు తరలించారు

### : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆర్. వెంకటరమణ.

### సెప్టెంబర్ 19 అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినోత్సవం.

**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** పాము కాటు గురైన వ్యక్తిని నాటు వైద్యం కోసం కాలయాపన చేయకుండా తక్షణమే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి కానీ, వైద్యశాలకు తరలించడం ద్వారా పాము కాటు విషం నుండి బయటపడి ప్రాణాలను కాపాడుకోవచ్చని నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆర్.వెంకటరమణ జిల్లా ప్రజలకు సూచించారు. సెప్టెంబర్ 19వ తేదీ అంతర్జాతీయ పాముకాటు అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు డాక్టర్ సుదర్శన్ బాబు,డాక్టర్ అశ్రఫ్ అలీ,డాక్టర్ శ్రీజ,డాక్టర్ లక్ష్మీప్రసన్న,డాక్టర్ భరత్ కుమార్,మరియు జిల్లా అంటువ్యాధుల నివారణ అధికారి మోడీ రమేష్,జిల్లా మాస్ మీడియా అధికారి రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర వెంకట రమణ మాట్లాడుతూ పాము కాటు విష ప్రభావం పై ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు మరియు ప్రతి గ్రామంలోని ఆరోగ్యకర్తలు కూడా అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు పాములు రాకుండా ఇంటి చుట్టూ చెత్తాచెదారుల పరిశు భ్రంగా ఉంచుకోవాలని అలాగే పాములకు ఆహారమైనటువంటి ఎలుకలు వంటివి ఇంటి పరిసరాలకు రాకుండా కలుగులు,రంధ్రాలు లేకుండా చూడాలని ఆయన సూచించారు. పాముకాటుకు గురైన వెంటనే నాటువైద్యాలు ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా సామాజిక కార్యక కేంద్రం లేదా సర్వజన వైద్యశాలకు వెళ్లి ప్రాణాలను కాపాడుకోవాలని ప్రతి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటీ స్నేక్ వినం ఇంజక్షన్ (పాము కాటుకు విరుగుడు సూది మందు) అందుబాటులో ఉన్నదని ప్రజలెవరు పాముకాటుకు భయపడకుండా తక్షణమే పాము కాటు గురైన వ్యక్తిని వైద్యశాలకు తరలిస్తే సురక్షితంగా బయటపడచ్చని ఆయన అన్నారు.




## ఉమ్మడి కర్నూలు జిల్లా లో ఘనంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు.

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 19,(ప్రజా రిపబ్లిక్):** ఉమ్మడి కర్నూలు జిల్లా లో శు క్రవారం రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, కర్నూలు జిల్లా పరిధిలోని ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం, పత్తికొండతో పాటు కర్నూలు నగరంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి అభిమానులు ఆయన పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ జరుపుకున్నారు. కర్నూలు నగరంలో మేముల శ్రీధర్ శెట్టి బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేల మంది మహిళలకు చీరెలు పంపిణి చేసి, అన్నదానం నిర్వహించారు. అలాగే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా. ముస్లిం మైనార్టీ నాయకులు. టిడిపి నాయకులు. బైరెడ్డి అభిమానులు. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం చిన్నమ్మ సర్కిల్లోని. గోకారి మయ దర్గాలో. ప్రత్యేక ప్రార్థనలు చేసి. బైరెడ్డి కి ఎల్లవేళలా. ఆయు ఆరోగ్యాలతో తులతూగాలని. అల్లాని ప్రార్థించారు. మైనార్టీ నాయకులు షేక్ బాబ్ జాన్ . పి అబ్దుల్లా . కె.కృష్ణారెడ్డి . సీమ కృష్ణ, కె.మద్దిలేటి, జమీర్ భాష, . సుహేల్, కురువ మల్లయ్యలు పాల్గొన్నారు.నందికొట్కూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి, పాములపాడు, జూపాడు బంగ్లా, మిడ్తూరు, పగిడ్యాల, నందికొట్కూరు పట్టణం లో ఆలయాలు, మసీదు, చర్చి లలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, సేవా కార్యక్రమాలు , అన్నదానాలు, రక్తదానాలు బైరెడ్డి కోసం చేశారు. నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి వేల మంది మహిళలకు చీరెలు పంపిణి చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లు, పాలు పంపిణి, అన్నదానం నిర్వహించారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు యం. వి. రమణారెడ్డి అన్నదానం చేశారు. ఇలా బైరెడ్డి అభిమానులు పోటీ పడి సేవా కార్యక్రమాలు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



## బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు అన్నదానం.



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 19,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిలోని పేద రోగులకు అన్న ప్రసాద వితరణ ఎంతో పుణ్యమని, ధాత యం. వి. రమణారెడ్డి అభినందనీయులని నూనెపల్లె కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు సగినాల తిమ్మయ్య, నంద్యాల జిల్లా యాదవ మహాసభ నాయకులు గోపాల్ యాదవ్, లయన్స్ క్లబ్ అన్న ప్రసాద వితరణ పర్యవేక్షకులు పెసల శ్రీకాంత్ లు అన్నారు.శుక్రవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ధాత యం. వి. రమణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేద రోగులకు అన్నప్రసాధ వితరణ చేశారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు మాట్లాడుతూ బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎంతో మందికి ప్రేరణ అన్నారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, ఆయన పుట్టినరోజు వేడుకలు అభాగ్యుల మధ్య సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం, పేద రోగులకు అన్న ప్రసాద వితరణ చేయడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు సంజీవరెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, బోధనం నంద కుమార్ యాదవ్, చాబోలు లింగమయ్య, శ్రీనివాసరెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి ఆధ్వర్యంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి నిర్వహించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com